సైబర్ నేరాగాళ్ల నుంచి అప్రమత్తంగా ఉండాలి



లోన్ ఆప్స్ ద్వారా అప్పు... మీ ప్రాణాలకు ముప్పు
జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్ : సైబర్ నేరగాళ్ల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్ల చూపే మోసపూరిత ఆశలకు గురి కారాదని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం అనేక రకాలుగా సైబర్ నేరగాళ్ల ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. అధిక లాభాల కోసం ఆశపడి ఆన్లైన్లో పెట్టుబడి పెట్టవద్దని ఎస్పీ సూచించారు. ఎవరో చెప్పింది విని లేదా సోషల్ మీడియాలో యాడ్స్ చూసి మోసపోవద్దన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు మీకు క్యూఆర్ కోడ్ పంపించి దాన్ని స్కాన్ చేస్తే మీకు డబ్బులు వస్తాయని చెప్తే నమ్మవద్దన్నారు. ఆన్లైన్ లోన్స్ గురించి లోన్స్ యాప్లను మీ ఫోన్ లో డౌన్లోడ్ చేసినప్పుడు మీ ఫోన్లో ఉన్న అన్ని ఫోన్ నెంబర్లు ఫోటోలు మీ వ్యక్తిగత వివరాలు యాప్ వారు మీ అనుమతి లేకుండా తీసుకుంటారని తెలిపారు. తర్వాత మీరు తీసుకున్న లోన్ తిరిగి కట్టిన ఎక్కువ డబ్బులు కట్టమని ఆ వివరాలతో వేధింపులకు గురి చేస్తారు తస్మాత్ జాగ్రత్త అని ఆన్లైన్ లోన్ ఆప్స్ ద్వారా లోన్స్ తీసుకోరాదని సూచించారు. సైబర్ నేరగాళ్లుడబ్బు దోచేస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి, డయల్ 100కి కాల్ చేసి, పోర్టల్లో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారన్నారు.

కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ నేడు నిరసన

జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్
నవతెలంగాణ-నర్సాపూర్



కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో తెలంగాణపై వివక్ష చూపి నిధులు కేటాయింపులో అన్యాయం చేసిందని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజనేయులు గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ సోమవారం నర్సాపూర్ పట్టణంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులు, బ్లాక్, మండల అధ్యక్షులు మహిళా కాంగ్రెస్ నాయకురాలు యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆంజనేయులు గౌడ్ కోరారు.

సమాజానికి ఉపయోగపడే విద్యావేత్తలను తయారు చేయండి

ఐఐటీ చుక్కారామయ్య ఇష్టా జూనియర్ కళాశాల ప్రారంభోత్సవంలో డీఎస్పీ రవీందర్‌రెడ్డి



నవతెలంగాణ-పటాన్‌చెరు



రేపటి భావి భారత పౌరులుగా ఎదిగి సమాజానికి ఉపయోగపడే విద్యావేత్తలను ఈ సమాజానికి అందిం చాల ని పటాన్‌చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి ఆకాంక్షించారు. బీరంగూడలోని సాయిభగవాన్ కాలనీలో ఐఐటి చుక్కా రామయ్య ఇష్టా జూనియర్ కళాశాల ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఐఐటి చుక్కా రామయ్య ఇష్టా విద్యాసంస్థల చైర్మెన్ కార్తీక్ కోటాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. చుక్కా రామయ్య ఐఐటి సంస్థలను ఏర్పాటు చేసి ఎందరినో భవిష్యత్తు తరాల ఇంజనీర్లను సమాజానికి అందించి ఐఐటి రామయ్యగా అందరికీ సుపరిచితులయ్యారన్నారు. ఐఐటి చుక్కా రామయ్య విద్యా సంస్థలు బీరంగూడకు రావడం చాలా సంతోషకరమ న్నారు. భవిష్యత్తులో ఈ కళాశాల మరిన్ని ఐఐటి, నీట్ ర్యాంకులను విద్యార్థులకు అందించాల ని అలానే విద్యార్థు లకు మంచి భవిష్యత్తును అందించాలని ఆశిస్తున్నానన్నారు. ఇష్టా విద్యాసంస్థలు అకాడమీ ప్రిన్సిపల్ ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ.. ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ, బైపిసి, ఎంఈసి, సిఈ సి, గ్రూపులతో పాటు ఐఐటి, నీట్, ఎన్‌డిఏ, సీఏ, సివిల్స్ కోచింగ్‌లు కూడా ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇష్టా విద్యా సంస్థల డైరెక్టర్ వినోద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



సామ్యతండాలో వ్యక్తి హత్య

రెండు రోజుల క్రితం హత్య చేసినట్లు అనుమానం
నవతెలంగాణ-శివ్వంపేట



శివ్వంపేట మండలంలోని టిక్యా దేవమ్మ గూడ గ్రామపంచాయతీ పరిధిలోని సామ్యతండాలో వ్యక్తిని హత్య చేసిన సంఘటన ఆలస్యంగా ఆదివారం వెలుగులోకి వచ్చింది. స్థానికులు, ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సామ్య తాండకు చెందిన మాలోత్ మదన్ లాల్ (40) ఇంట్లో ఉంటరిగా ఉంటూ జీవనం సాగిస్తుండేవాడు. మదన్ లాల్‌కు చేగుంట మండలం కర్నాల్ పల్లి తాండకు చెందిన అమ్మాయితో వివాహం జరగ్గా వారికి ఒక పాప జన్మించింది. కుటుంబ తగాదాలతో గత కొన్ని నెలల క్రితం భార్య తల్లిగారింటికి వెళ్ళిపోయిందని తెలిపారు.



(ఫైల్)

తల్లిదండ్రులు కూడ గతంలో మరణించడంతో ఇంట్లో మదన్ లాల్ ఒక్కడే ఒంటరిగా ఉండేవాడు. పక్కింటి వారు ఆదివారం సాయంత్రం అటుగా వెళ్లడంతో ఇంటి తలుపులు తెరిచి ఉండటం గమనించగా ఇంట్లో మదన్ లాల్ రక్తపు మడుగులో విగత జీవిగా కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. శనివారం సాయంత్రం హత్య జరిగినట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సమాచారం అందుకున్న తూప్రాన్ సీఐ రంగ కృష్ణ, ఎస్ఐ మధుకర్ రెడ్డి తన సిబ్బందితో హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని క్లూస్ టీం, డాగ్ స్వాడ్‌ను రప్పించి హత్య వివరాలు సేకరిస్తున్నారు. హత్య కేసును చేధించి, నిందితులను త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు.

షాహిదుల్లా దర్గాను దర్శించుకోవడం అదృష్టం




నవతెలంగాణ-టేక్మాల్

షాహిదుల్లా దర్గాను దర్శించుకోవడం అదృష్టమని హైదరాబాద్ ఎమ్మెల్సీ మీర్జా మహమ్మద్ అన్నారు. ఆదివారం టేక్మాల్‌లో జరుగుతున్న 197వ షాహెదల్లా దర్గా ఉర్సు ఉత్సవాల్లో పాల్గొని ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రజలందరూ మతాలు, కులాలకతీతంగా దర్గా ఉత్సవాల్లో పాల్గొనడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇంత ఆదరణ ఉన్న ఈ దర్గాకు మహెూన్నతమైన చరిత్ర ఉందన్నారు. ఇలాంటి చరిత్ర కలిగిన దర్గాను రక్షించుకొని అభివృద్ధి చేసుకోవడం కోసం తన వంతు శాయశక్తులా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గా పీఠాధిపతి హజ్రత్ సయ్యద్ షాహ్ అహ్మద్ నూరుల్ల హుస్సేని, అహ్మద్ సర్ఫ్రజుద్దీన్ సిద్ధిఖీ, మహమ్మద్ అబ్దుల్ బాసిత్ నిజామి, మహమ్మద్ వాజిద్ భాషా, సయ్యద్ ముజీవుద్దీన్, యం ఏ సలీమ్ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు

ఇష్టపడి చదవండి సక్సెస్ మీ వెంటే..

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి
- చదువుతోపాటు జ్ఞానాన్ని పెంపొందించుకోండి
- ఐఐటి ప్రొఫెసర్ డా.. హిమబిందు
- ఐఐటి చుక్కా రామయ్య ఇష్టా జూనియర్ కళాశాల కృష్ణవేణి క్యాంపస్ ఫేర్‌వెల్ డే వేడుకలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రతీ విద్యార్థి ఇష్టపడి చదివితే సక్సెస్ వెంటే వస్తుందని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి విద్యార్థులకు ఉద్బోధిం చారు. ఐఐటి చుక్కా రామయ్య ఇష్టా జూనియర్ కళాశాల కృష్ణవే ణి క్యాంపస్‌లో ఫేర్‌వెల్ డే వేడుకలను ఆ సంస్థ చైర్మెన్ కార్తీక్ కోట ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, ఐఐటి ప్రొఫెసర్ డాక్టర్ హిమబిందులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా జూలకంటి మాట్లాడుతూ.. తల్లిదండ్రులు కష్టపడి పిల్లల్ని చదివిస్తారని.. కాబట్టి ఇష్టపడి చదివాలన్నారు. ఇష్టా కాలేజ్ యాజమాన్యం విద్యార్థుల సక్సెస్ కోసం ఎంతో కృషి చేస్తున్నదని.. విద్యార థులకు చదువులతో పాటు ఇతర రంగాలపై శిక్షణ ఇస్తున్న ద న్నారు. విద్యార్థిగా ఉన్నప్పటి నుంచే మనిషి ఎదుగుదల మొదలవుతుందన్నారు. ప్రతీ విద్యార్థి మంచి సక్సెస్ సాధిం చాలని శుభాకాంక్షలు తెలిపారు.





ఐఐటి - హైదరాబాద్ ప్రొఫెసర్ డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ.. ఒక విద్యార్థి తన సక్సెస్ అందుకు న్నప్పుడు తన తల్లిదండ్రుల్లో ఉన్న ఆనందం అంతా ఇంతా కాదన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని విజయం సాధించాలని.. తాను ఐఐటి ప్రొఫెసర్‌గా ఉన్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. తన తండ్రి ఆటో డ్రైవ ర్ అని.. తనను ఉన్నత చదువుల కోసం చాలా కష్టపడ్డారన్నారు. చదువు తో పాటు జ్ఞానం పెం పొందిచుకోవాలన్నారు. ఇష్టా విద్యాసంస్థల యజ మాన్యం తమ విద్యార్థులు చదువుతో పాటు ఇతర రంగాల్లో రాణించడానికి సివిల్స్ కోచింగ్, నేవీ, ఎయిర్ ఫోర్స్ లాంటి ఉద్యోగాలకు ఇప్పటి నుంచే శిక్షణ ఇవ్వడం అభినందనీయ మన్నారు. విద్యార్థులు ఇలాంటి అవకాశాలు అందిపుచ్చుకొని విజయం సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం పటాన్ చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడు తూ.. విద్యార్థులు ఇష్టపడి చదివి భవిష్యత్తు విద్యావేత్తలుగా ఎదగాలన్నారు. విద్యార్థులకు ఇంటర్ తో పాటు ఎన్డీఏ ఆర్మీ నేవీ కోర్సులు ఇంటర్ నుంచి అందించడం చాలా గొప్ప విషయమన్నారు. ఆయన చేతుల మీదుగా ఎన్డీఏ విద్యార్థు లకు మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆదరి ంచిన సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్ర మంలో ఐఐటి చుక్కారామయ్య ఇష్టా విద్యాసంస్థల చైర్మన్ కార్తీక్, డైరెక్టర్ వినోద్‌కుమార్, అకాడమిక్ డీన్ ప్రేమ్ కుమార్, ప్రిన్సిపాల్ దీప, సంగారెడ్డి బ్రాంచ్ ప్రిన్సిపల్ రవి కిరణ్ రెడ్డి, అకాడమిక్ ప్రిన్సిపల్ సుధాకర్, అతిథులు గా కృష్ణవేణి స్కూల్స్ డైరెక్టర్ నాగరాజు, అవినాష్ కాలేజీ ప్రిన్సిపాల్ జివెంకటేష్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



పార్లమెంట్లో బిల్లు పెట్టి ఆర్టికల్ 341 ప్రకారం వర్గీకరణ చేయాలి

బిజెపి ప్రభుత్వాన్ని నిలదీయాలి
చెన్నూరు శాసనసభ్యులు వివేక్ జి. వెంకటస్వామి



నవతెలంగాణ-సంగారెడ్డి

పార్లమెంట్లో బిల్లు పెట్టి ఆర్టికల్ 341 ప్రకారం వర్గీకరణ జరపాలని, బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీయాలని చెన్నూరు శాసనసభ్యులు వివేక్ జి. వెంకటస్వామి డిమాండ్ చేశారు. సంగారెడ్డి అంబేద్కర్ భవన్‌లో ఆదివారం మాల ఉద్యోగుల వార్షిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై అంబేద్కర్, పివి రావు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలలపై కొందరు అనవసరంగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మాలల్లో కూడా చాలామంది పేదవారు ఉన్నారన్నారు. మందకృష్ణ మాదిగ కేవలం మాదిగల గురించే మాట్లాడుతున్నారని మాల మాదిగల కన్నా ఎస్సీ ఉపకులాల గురించి మాట్లాడడం లేదన్నారు. అట్టడుగున ఉన్న వారి గురించే కాక ఓసిలు పొందుతున్న ఈ డబ్ల్యూసి గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఎస్సీలపై మనువాదులు దాడులు చేస్తున్నా, అత్యాచారాలు చేస్తున్నా ఎందుకు నోరు విప్పడం లేదన్నారు. పార్లమెంట్లో బిల్లు పెట్టి ఆర్టికల్ 341 ప్రకారం వర్గాకరణ జరపాలని మోదీని ఎందుకు అడగడం లేదన్నారు. ఢిల్లీకి వెళ్లి లక్ష డప్పులు మోగించాలని, బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ జర్నలిస్ట్ సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ బుద్ధవనం ప్రాజెక్టు డైరెక్టర్ మల్లేపల్లి లక్ష్మయ్య, మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బక్కన్న, సమన్వయకర్త అనంతయ్య, బిఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగి నాగయ్య, ముఖ్య సలహాదారులు బి. విజయ రావు, ఉపాధ్యక్షులు పుండరీకం, ప్రధాన కార్యదర్శి బి. రాజు, మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.జనార్ధన్, జిల్లా అధ్యక్షులు అందోల్ మల్లేశం, ట్రెజరర్ మొగులయ్య, ఉషా కాంత్, సీనియర్ సిటిజన్ మల్లేశం అనంతరం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ ప్రయోజనాలు కాపాడేందుకే కేంద్ర బడ్జెట్

- సామాన్య ప్రజలు అంటే కేంద్ర ప్రభుత్వానికి లెక్కలేదు.
- ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేసే విధంగా బడ్జెట్ సవరణలు చేయాలి
- తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్‌లో ఒరిగిందేమీ లేదు
- కేంద్ర బడ్జెట్ ను నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం
- సీపీఎం నిరసనలో రాష్ట్ర కార్యదర్శి చుక్క రాములు



నవతెలంగాణ-సంగారెడ్డి

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలను కాపాడేందుకు ఉపయోగ పడుతుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో సంగారెడ్డిలో ఆదివారం కేంద్ర ప్రభుత్వం దిష్టి బొమ్మను దహనం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ బడా కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలను కాపాడే విధంగా ఉందన్నారు. సామాన్య ప్రజలకు నేరుగా లబ్ధి కల్పించేందుకు ఎలాంటి చర్యలు లేవన్నారు .వేతన జీవులను పెద్దఎత్తున సంతృప్తి పరుస్తామంటూ గొప్పలు చెప్పి ముష్టి వేసినట్లు ఊరట కల్పించారన్నారు. దేశ ప్రజల బడ్జెట్ అంటూ ప్రధాని మోడీ గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. రాష్ట్రంలో బీజేపీ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలున్నా రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాబట్టలేక పోయారని తెలిపారు. రాష్ట్ర విభజన హామీలను గాలికొదిలేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో విమానాశ్రయాల ఏర్పాటుకు రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఐఐఎం, హైస్పీడ్ రైల్వే ట్రాక్‌లకు నిధుల ఊసే లేదని విమర్శించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కొన్ని రాష్ట్రాలకు మాత్రమే నిధులు కేటాయించారని తెలిపారు. ఎరువుల సబ్సిడీ నిధుల్లో కోత రూ.50,65,345 కోట్లతో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో రూ.12,76,338 కోట్లు, అంటే 25.2 శాతం వడ్డీల చెల్లింపునకే కేటాయించారన్నారు. వ్యవసాయ రంగానికి గతం కన్నా రూ.10 వేల కోట్లు తగ్గించారని తెలిపారు. ఎరువుల సబ్సిడీకి రూ.11 వేల కోట్లు కోత విధించారని పేర్కొన్నారు. ప్రధాని మోడీ దేశంలో రూ.25 కోట్ల మందిని దారిద్ర్య రేఖకు ఎగువకు తెచ్చామని చెప్తూనే 2029 వరకు 80 కోట్ల మందికి ఐదు కిలోల చొప్పున రేషన్ షాపుల ద్వారా ఉచిత బియ్యం పంపిణీ చేస్తామన్నారని గుర్తు చేశారు. ఉపాధి హామీ చట్టానికి 2023-24లో రూ.89,154 కోట్లు ఖర్చు చేయగా, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.86 వేల కోట్లు మాత్రమే కేటాయించారని తెలిపారు. దళిత, గిరిజనులకు బడ్జెట్, సబ్‌ప్లాన్ కింద చేసిన కేటాయింపులు ఆ వర్గాల అభివృద్ధికి ఏమాత్రం ఉపయోగపడడం లేదని పేర్కొన్నారు.

పారి శ్రామిక రంగం ఉత్పత్తికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. కార్పొరేట్లకు పన్ను రాయి తీలు, బ్యాంకుల అప్పుల ఎగవేతకు అవకాశం కల్పిస్తూ తయారు చేసిన ఈ బడ్జెట్‌ను పారి శ్రామిక, వ్యవసాయ అభివృద్ధికి అనుకూలంగా తీర్చిదిద్దాలని కోరారు. వలసలను, ఆత్మహత్యలను నిరోధించే విధంగా బడ్జెట్‌ను రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. అడివయ్య, జిల్లా కార్యదర్శి జి.జయరాజ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి. మల్లేష్, కే. రాజయ్య, ఏ.మానిక్, జి. సాయిలు, జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్, కృష్ణ సిపిఎం నాయకులు అశోక్, రమేష్ గౌడ్, పాండురంగా రెడ్డి, సత్తిబాబు, బాలరాజు, వంశీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కల్పగూర్ పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి మండలంలోని కల్పగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-2000 పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు మంజీరా డ్యామ్ వద్ద ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఉపాధ్యాయులు సుధాకర్, కృష్ణయ్య, మనోహర్, సంపత్ కుమార్, రాణిలకు శాలువాతో సత్కరించి మెమోంటో అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మీరంతా ఉన్నత స్థాయిలో నిలవాలన్నారు. క్రమశిక్షణ పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అంబరీష్, పవిత్రం, సురేష్, షరీఫ్, వరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహాసభల జయప్రదంలో వాలంటీర్ల సేవలు మరువలేనివి

- భవిష్యత్ పోరాటాలకు మహాసభ వేదికైంది..
- సహకారం అందించిన వారికీ కృతజ్ఞతలు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డిలో జనవరి 25 నుంచి 28 వరకు జరిగిన సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభలు దిగ్విజయంగా జరగాయని.. ఈ మహాసభల జయప్రదం కోసం వాలం టీర్స్ నిర్విరామంగా కష్టపడి పనిచేశారని, వారి సేవలు మరువలేనివి అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. సంగారెడ్డి కేవల్ కిషన్ భవన్లో మహాసభల నిర్వహణలో భాగస్వామ్యం అయిన వాలం టీర్లకు కృతజ్ఞత సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా చుక్క రాములు హాజరై మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లాలో సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు జయప్రదం కావడంలో జిల్లా ప్రజానీకం, కార్మికులు, కార్యకర్తలు మీడియా మిత్రులు, శ్రేయోభిలా షులు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించారని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా పారిశ్రామిక కార్మికులు మహాసభలు జయప్రదం కోసం విరాళాలు అంది ంచడంతో పాటు మహాసభల నిర్వహణలో నిర్విరామంగా కష్టపడి పనిచేసి వాలంటీర్స్ సేవలు అందించారని.. వారి సేవలు అమోఘన్నారు. వాలంటీర్లు కమ్యూనిస్టు క్రమశిక్షణతో పని చేశార న్నారు. ప్రతినిధులకు ఎక్కడా ఇబ్బంది కలగ కుండా సరైన వసతి ఏర్పాట్లు చేశారన్నారు. రాష్ట్ర మహాసభలు సంగారెడ్డిలో జరగడం శుభ పరిణామం భవిష్యత్తు పోరాటాలకు ఈ మహాసభలు వేదికయ్యాయని తెలిపారు. మహాసభలలో అనేక తరగతులకు సంబంధించిన సమ స్యలపై తీర్మానాలు చేసిందన్నారు. నూతనంగా ఎన్నికైన రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో రానున్న కాలంలో ప్రజా పోరాటాలకు శ్రీకారం చుడతామని.. ఈ పోరాటంలో ప్రజ లు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజ్, రాష్ట్ర కమి టీ సభ్యులు అడివయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.మల్లేశం, కే.రాజయ్య, జి.సాయిలు, ఏ. మాణిక్యం, జిల్లా కమిటీ సభ్యులు, పి.కృష్ణ, జిల్లా నాయకులు పాండు రంగా రెడ్డి, నరసింహారెడ్డి, యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మిషన్ భగీరథ పైపులు దగ్ధం

నవతెలంగాణ-మునిపల్లి



మండల పరిధిలోని బుధేరా గ్రామ శివారులో ఆదివారం మిషన్ బగీరథ పైపులు అగ్నికి ఆహుతయ్యాయి. గుర్తు తెలియని వ్యక్తులు పైపులు ఉన్న పరిసర ప్రాంతాల్లో ఉన్న గడ్డికి నిప్పు పెట్టడంతో మంటలు వ్యాపించి పక్కనే నిలువు చేసిన మిషన్ భగీరథ పైపులకు మంటలు అంటుకుని అవి దగ్ధమయ్యాయి. పరిసర ప్రాంతాల వారు మంటలను ఆర్పివేసేందుకు చేసిన ప్రయత్నం ఫలించలేదు. సదాశివపేట పట్టణంలోని అగ్నిమాపక వాహనం సంఘటన స్థలానికి వచ్చి మంటలను ఆర్పివేశారు. ఈ ఘటనలో లక్షల రూపాయల విలువ చేసే పైపులు దగ్ధమయ్యాయని స్థానికులు తెలిపారు.

కార్పొరేట్ అనుకూల బడ్జెట్

- బడ్జెట్‌లో కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతుల ప్రయోజనాలకు మొండి చేయి
- నిరసన వ్యక్తం చేసిన సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం నాయకులు



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశ ప్రవేశపెట్టిన రూ.50,65,345 కోట్ల బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు, బడా పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా, కార్పోరెట్లకు ఉందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కాముని గోపాలస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాళ్ళబండి శశిధర్, తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి ఆరోపించారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సెంటర్లో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడ్జెట్‌లో దేశంలో ఉన్న 40 కోట్ల మంది కార్మికుల ప్రయోజనాలను దెబ్బ తీసే విధంగా బడ్జెట్ రూపకల్పన చేశారన్నారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. గ్రామీణ పేదలకు ఎంతో ఉపయోగపడుతున్న ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య వైద్యం, ఉపాధి రంగాలకు ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థకు నిధులు కేటాయింపులలో మొండి చేయి చూపారని విమర్శించారు. ప్రధానమంత్రి ఆవాజ్ యోజన కింద సంవత్సరానికి రెండు కోట్ల ఇండ్లను నిర్మిస్తామని చెప్పిన ప్రభుత్వం బడ్జెట్లో అందుకు తగిన విధంగా నిధులు కేటాయించలేదని విమర్శించారు. నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు చల్లారపు తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ తాడూరి రవీందర్, అమ్ముల బాల నరసయ్య దాసరి ప్రశాంత్, తాటోజు రవీంద్ర చారి, బత్తుల అభినవ్, శ్రవణ్, పాల్గొన్నారు.

కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి

- విద్యార్థి దశలో ప్రతి క్షణాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్ ఏ శరత్



నవతెలంగాణ-నర్సాపూర్



గిరిజన గురుకుల సంక్షేమ కళాశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి ప్రతి క్షణాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థి దశలో బంగారు భవిష్యత్తు వైపు బాటలు వేయాలని గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్ శరత్ అన్నారు. ఆదివారం నర్సాపూర్ పట్టణ సమీపంలోని అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల కళాశాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద గిరిజన విద్యార్థుల కోసం రాష్ట్రంలో అనేక గిరిజన గురుకుల సంక్షేమ కళాశాలలను నిర్మించి వారికి మంచి విద్యను అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రతి విద్యార్థి విద్యార్థి దశలో కష్టపడి చదివి కళాశాలలకు, అటు తల్లిదండ్రులకు అధ్యాపక బృందానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ప్రతిక్షణం సద్వినియోగం చేసుకోవడం ద్వారా మంచి ఫలితాలతో పాటు మంచి భవిష్యత్తును సంపాదించుకోవచ్చన్నారు. అదేవిధంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రాయి విద్యార్థుల తాగునీటి కోసం వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్ శరత్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి ఆరోఓ వాటర్ ప్లాంట్ ను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గురుకులం ఓఎస్‌డిడి శ్రీనివాస్ రెడ్డి, మెదక్ జోన్ ఆర్‌సి గంగారాం నాయక్, సిఓఏ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాస్ రాయి ,వైస్ ప్రిన్సిపాల్ బలోజి, కృష్ణకిషోర్, కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న ఉజ్వల్ రెడ్డి



నవతెలంగాణ-జహీరాబాద్

మండలంలోని శేఖాపూర్‌తాండాకు చెందిన రాథోడ్ పూరియా కుమారుడి వివాహ వేడుకలో, అలాగే జహీరాబాద్ పట్టణంలోని ఎస్.వి కన్వెన్షన్‌లో ఝరాసంఘం మండలం కమాల్‌పల్లి గ్రామానికి చెందిన బగ్గీ చంద్రప్ప పటేల్ కుమారుడి వివాహ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మెన్ మహ్మద్ అబ్దుల్ ముబీన్, జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వలిమా వేడుకలో పాల్గొన్న మొహమ్మద్ తన్వీర్



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని గౌరీ ప్యాలెస్‌లో జహీరాబాద్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఫక్రుద్దీన్ కుమారుని వలిమా వేడుక జరిగింది. ఈ వేడుకలో టీజీ ఐడీసీ మాజీ చైర్మెన్ మొహమ్మద్ తన్వీర్, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ ఉజ్వల్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ నరోత్తంలు పాల్గొని వధూవరులకు శుభాకా ంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి నాగిరెడ్డి, జిల్లా కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ హనాన జావిద్, సంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోవర్దన్ రెడ్డి, నవీద్ ,మోయిన్, ఖిజార్ ఖాన్, పాత్రికేయులు సయ్యద్ మహబూబ్ అలీ, ఎస్‌కే అహ్మద్, పటేల్, మీనాజ్, మొహమ్మద్ నసీర్, ఫైసల్ ఖురేషిఅన్సర్ మౌలా తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మొండిచేయి

నవతెలంగాణ-హత్నూర

రూ.50,65,345 లక్షల కోట్లతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మరోసారి తెలంగాణకు మొండిచేయి చూపిందని టీపీసీసీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎం.ఏ హకీం మండిపడ్డారు. దౌల్తాబాద్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విభజన చట్టంలో తెలంగాణకు రావాల్సిన నిధులు, బయ్యారం స్టీల్ ప్లాంట్, హైదరాబాద్-నాగపూర్ కారిడార్, మెగా లెదర్ పార్క్, మెట్రో రైలు రెండో దశ నిధుల కేటాయింపు, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా, ప్రత్యేక నిధుల కేటాయిపులో వివక్ష చూపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ నుంచి బీజేపీకి చెందిన ఎనిమిది మంది ఎంపీలు, అందులోనూ ఇద్దరు మంత్రులు ఉండి కూడా తెలంగాణకు నిధులు రాబట్టడంలో విఫలమయ్యా రన్నారు. అందుకు నిరసనగా పీసీసీ ఆదేశానుసరం నేడు అంబేద్కర్ విగ్రహాల వద్ద నిరసన కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమం లో ప్రసాద్, మొహమ్మద్ రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మధ్య అసమానతలు పెంచే బడ్జెట్



నవతెలంగాణ-సదాశివపేట

నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన బడ్జెట్ అంబానీ, అదానీ, కార్పొరేట్ల కోసమే అన్నట్టుగా ఉన్నదని.. ఇది ప్రజల మధ్య అసమానతలు పెంచేలా ఉన్నదని సీపీఐ(ఎం) సదాశివపేట ఏరియా కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. గత బడ్జెట్ కంటే ఐదు శాతం పెరిగింది. ప్రతి పద్దుకూ ఐదుశాతం కేటాయింపులు పెరిగితే.. పోయినసారి కేటాయింపులతో సమానంగా ఉంటుంది. ప్రజల మధ్య అసమానతలు పెంచి కార్పొరేటు శక్తులకు అనుకూలంగా ఈ బడ్జెట్ ఉన్నదన్నారు. ఉపాధి హామీకి గత బడ్జెట్లో రూ.86 వేల కోట్లు కాగా.. ఈసారి కూడా రూ.86 వేల కోట్లే కేటాయించారన్నారు. ఐదు శాతం పెంచాలంటే సుమారు రూ.90 వేల కోట్లు ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ చట్టానికి కనీసం రూ.2.5 లక్షల కోట్లు కేటాయిస్తే గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలు తగ్గుతాయన్నారు. పేదరికాన్ని నిర్మూలించాలంటే ఆహార భద్రతకు ఎక్కువ నిధులు కేటాయించాలన్నారు. గతంలో రూ.2.70 లక్షల కోట్లు ఇవ్వగా.. మోడీ ప్రభుత్వం క్రమంగా తగ్గిస్తూ.. గతేడాది రూ.2.03 లక్షల కోట్లకు కుదించిందన్నారు. సవరించిన అంచనాల్లో రూ.1.97 లక్షల కోట్లకు కుదించారన్నారు. ఇప్పుడు రూ.2.04 లక్షల కోట్లే మాత్రమే కేటాయించిందన్నారు.అందుకే ఈ బడ్జెట్ పేదిరికాన్ని కాదు..పేదల్ని నిర్మూలించే బడ్జెట్ అన్నారు. భారతదేశంలో 65 శాతం ప్రజలు గ్రామీణ ప్రాంతంలో ఉండగా గతేడాది రూ.2.60 లక్షల కోట్లు కేటాయించినా.. ఖర్చుపెట్టింది 1.90 లక్షల కోట్లు మాత్రమే అన్నారు. అంటే రూ.75 వేల కోట్లను గ్రామాల అభివృద్ధికి ఇక ఖర్చు పెట్టలేమని పార్లమెంట్ సాక్షిగా మోడీ సర్కారు తెగించి చెప్పిందన్నారు. గతేడాది జల జీవన్(రక్షిత తాగునీటి జలాల కోసం)కు రూ.70 వేల కోట్లు కేటాయించి.. దాన్ని రూ.22వేల కోట్లకు సవరించారు. 70 శాతం నిధులను మాత్రమే జలజీవన్ పథకానికి వాడారన్నారు. ఇప్పుడు రూ.65 వేల కోట్లు కేటాయిస్తున్నట్టు గొప్పగా చెప్పిందన్నారు. రైతులకు అత్యంత ముఖ్యమైనది యూరియాకు రూ.1.19 లక్షల కోట్లు కేటాయించి రూ.1.18 లక్షల కోట్లను ఖర్చు చేసిందని.. ఇప్పుడు రూ.1.18 లక్షల కోట్లనే ప్రకటించిందన్నారు. జీడీపీలో రూ.70 లక్షల కోట్ల విలువైన వ్యవసాయ రంగంపై అంబానీ, అదానీ లాంటి మల్టీనేషనల్ కంపెనీల దృష్టి పడిందన్నారు. అందుకే ఫర్టిలైజర్లకు ఇచ్చే నిధులను పెంచలేదన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజనలో భాగంగా గ్రామీణ ప్రాంతాలకు రూ.54 వేల కోట్లు కేటాయిస్తే.. సిమెంట్, ఐరన్ రేటు పెరిగిన నేపథ్యంలో అవి సరిపోదని గొడవ చేసినా సర్కారుకు పట్టలేదన్నారు. రూ.32,426 కోట్లు అంటే దాదాపు 40 శాతం నిధులు కేటాయించిన దాంట్లో కత్తిరించి పడేసిందన్నారు. గతేడాది ఆరోగ్య రంగానికి రూ.89 వేల కోట్లు కేటాయించి రూ.88 వేల కోట్లే ఖర్చుపెట్టారు. విద్యారంగానికి రూ.1.25 లక్షల కోట్లు కేటాయించి రూ.1.14 లక్షల కోట్లే ఖర్చు పెట్టారన్నారు. ప్రధానమంత్రి పేరుతో ఎస్సీ పిల్లలకు స్కాలర్ షిప్పులు ఇస్తున్నామని పోయినసారి రూ.6,050 కోట్లు కేటాయించి.. రూ.4,500 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారన్నారు. సవరించిన దాంట్లో 22 శాతం కోతపెట్టారన్నారు. ఇప్పుడు రూ.7 వేల కోట్లు ఇస్తామని గొప్పలు చెప్పకుంటున్నదని మండిపడ్డారు. పోషక్-1, పోషక్-2 రెండింటింకీ బడ్జెట్‌లో కోత పెట్టారన్నారు. గత బడ్జెట్‌లో వైబ్రెంట్ ఇండియా అనే పథకాన్ని పెట్టి రూ.1,000 కోట్లు కేటాయించి రూ.209 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారన్నారు. సామాజిక పెన్షన్లకు రూ.9,300 కోట్లే కేటాయించారని.. మూడేండ్లుగా దీన్ని పెంచలేదన్నారు. తెలంగాణ ప్రాంతానికి ఒక ప్రాజెక్టు కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ కేటాయింపులను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఉద్యోగస్తులకు ఇన్‌కమ్ ట్యాక్స్ వేయబోమని గొప్పగా చెబుతున్నారని.. దానికి తాము వ్యతిరేకంగా కాదన్నారు. కార్పొరేట్ల కోసం తీసుకొచ్చిన.. మతోన్మాదం ద్వారా ప్రజల మధ్య చీలికలు తెచ్చే బడ్జెట్ ఇది అన్నారు.

అస్తబల్‌లో మరమ్మత్తులకు నోచుకోని బోర్లు

15 రోజులుగా నీటి సరఫరా బంద్..

తీవ్ర ఇబ్బందులు పడుతున్న జనం



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని అస్తాబల్‌లో గత 15 రోజులుగా నీటి ఎద్దడితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెండు బోర్లు ఉన్నప్పటికీ మరమ్మత్తులకు నోచుకోవట్లేదు. మరమ్మతుల చేస్తామని చెప్పి బోర్ మోటర్లు విప్పి పైపులను రోడ్డు పక్కన పెట్టి 15 రోజులు గడుస్తున్నా.. మరమ్మతులు మాత్రం చేయలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంజీరా నీటితో ప్రజల ఇంటి అవసరాలు తీరుతు న్నాయి. అయితే ఇక్కడున్న ఒక బోర్‌లో మోటర్‌ను తీసేసి వృథాగా ఉంచారు. అందులో నీళ్ల పుష్కలంగా వస్తాయని.. అధికారులు ఎందు కు తీసేశారో అర్థం కావడం లేదని కాలనీవాసులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మరో బోర్ మోటర్ పైపులు తీసేసి మరమ్మతులు చేస్తామని చెప్పి ఇప్పటికీ 15 రోజులైనా మరమ్మతులు చేయించకుండా నిర్లక్ష్యంగా వదిలేశారన్నారు. వెంటనే బోర్ మోటార్లను మరమ్మత్తులు చేయించి నీటి సరఫరా చేయించే విధంగా అధికారులు కృషి చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.



'లక్ష డప్పులు.. వేల గొంతులు' గోడ పత్రిక ఆవిష్కరణ



నవతెలంగాణ-జహీరాబాద్

ఈనెల 7న జరిగే 'లక్ష డప్పులు..వేల గొంతులు' మహా ప్రదర్శనలో భాగంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలతో మహాజన సోషలిస్ట్ పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అబ్రహం మాదిగ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ కూడలి వద్ద ఆదివారం గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా అబ్రహం మాదిగ మాట్లాడుతూ..జహీరాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండల భాద్యులు, కార్యవర్గం మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజాస్వామిక వాదులు మనిషి కో సంకన డప్పు, సద్దిగట్టుకొని పెద్దఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కె.మానయ్య గౌడ్, నామకిరణ్ వైశ్య నామ సుభద్రమ్మ ట్రస్ట్, ప్రవీణ్ కుమార్ లింగాయత్, బి.ప్రకాష్ రితిన్స్ అకాడమీ, ఎం.యిర్మీయా పాస్టర్స్ కాలనీ అధ్యక్షులు, అల్లూరి వంశీరాజ్ దిశా మెంబెర్, బెన్నీ రైతులు పాల్గొన్నారు.

ఇరుకు రోడ్డుతో ఇబ్బందులు

- తరచూ ప్రమాదాలు..
- ప్రయాణమంటే జంకుతున్న జనం
- రోడ్డు విస్తరణ చేపట్టాలని విజ్ఞప్తి



నవతెలంగాణ-న్యాల్‌కల్

జహీరాబాద్-బీదర్ ఇరుకు రోడ్డుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం వేలాది సంఖ్యలో వాహనాలు ఈ రోడ్డు గుండా వెళ్తుంటాయని.. అయితే రోడ్డు ఇరుకుగా ఉండడంతో నానా అవస్థలు పడాల్సి వస్తోందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు మారుతున్నా.. ఈ రోడ్డు మాత్రం విస్తరణకు నోచుకోవడం లేదని మండిపడుతున్నారు. హైదరాబాద్, నారాయణఖేడ్, జహీరా బాద్, అందోల్ పట్టణాలు, మండలాల ప్రజలు ఈ రహదారి గుండా వెళ్లేందుకు భయం జంకుతున్నారు. ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణాలు సాగించాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. కర్ణాటక సరిహద్దు బీదర్-జహీరాబాద్ పట్టణ రోడ్డు ఉండడంతో ఈ రోడ్డు రద్దీగా ఉంటుంది. సమీప గ్రామాలు పట్టణాల ప్రజలు బీదర్‌లోని ఆస్పత్రికి వెళ్లాలంటే రద్దీతో రోడ్డుతో భయపడుతున్నారు. మూల మలుపుల్లో సూచిక బోర్డు కూడా లేకపోవడంతో ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి.. రోడ్లు బాగు చేయాలని కోరుతున్నారు.

రోడ్డును విస్తరించాలి



బీదర్-జహీరాబాద్ రోడ్డు అతి ప్రమాదంగా మారింది. రద్దీ పెరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరిం చాలి. ప్రభుత్వం చొరవ చూపి రోడ్డు పనులు చేపట్టాలి.

-మాతంశెట్టి ప్రవీణ్, హద్నూర్ వాసి

తరచూ ప్రమాదాలు..



ఈ ఇరుకు రోడ్డుతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికే ఎన్నో ప్రమాదాలు జరిగాయి. ఈ రోడ్డుకు మంజూరు ఉందా లేదా సమాచారం తెలియాల్సి ఉంది. ప్రభుత్వం స్పందించి రోడ్డు విస్తరణకు దృష్టి సారించాలి.

- పట్లోళ్ల జనార్దన్ రెడ్డి, చీకుర్తి

కేంద్ర బడ్జెట్‌లో జిల్లాకు మొండిచేయి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



నవతెలంగాణ-సంగారెడ్డి

కేంద్ర బడ్జెట్‌లో సంగారెడ్డి జిల్లా అభివృద్ధికి ఎలాంటి నిధులు కేటాయించకుండా కేంద్ర బీజేపీ ప్రభుత్వం మరోసారి మొండి చేయి చూపిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు తెలిపారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన రూ.50,65,345 లక్షల కోట్ల బడ్జెట్లో జిల్లాకు చిల్లిగవ్వ కూడా కేటాయించలేదని విమర్శించారు. జిల్లా అభివృద్ధి పట్ల కేంద్రంలోని బీజేపీకి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతోందన్నారు. బీహార్ రాష్ట్రంలో రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అధిక నిధులు ఆ రాష్ట్రానికే కేటాయించారన్నారు. జిల్లాలో పరిశ్రమలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో రైల్వేలకు నిధులు కేటాయించకపోవడం దుర్మార్గమన్నారు. ప్రతిష్టాత్మకమైన యూనివర్సిటీలు ఉన్న నిధులు లేవన్నారు. నిరుద్యోగులు కోసం బడ్జెట్ ఎదనీ ప్రశ్నించారు. ధరల నియంత్రణ కు ఎలాంటి నిర్దిష్ట చర్యలు లేవన్నారు. .మధ్యతరగతి జీవులకు ఉపశమనం కలిగించే ఇన్కమ్ టాక్స్ లిమిట్స్ ని రూ.15 లక్షలకు పెంచాల్సి ఉండిందన్నారు. కార్మికుల కనీస వేతనం ఊసే లేదని విమర్శించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం దేశంలో ఉన్న బీజేపీ పాలిత రాష్ట్రాలు, దాని కూటమి రాష్ట్రాల అభివృద్ధి చూడటం సరికాదన్నారు. బీజేపీ జిల్లా నాయకత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి జిల్లా అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు.

మాదిగల న్యాయ పోరాటానికి అండగా ఉంటాం

ప్రముఖ పారిశ్రామికవేత్త, నాయకులు కె.ప్రసాద్ రెడ్డి



నవతెలంగాణ-కోహిర్

ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ కోసం మాదిగలు చేస్తున్న న్యాయ పోరాటానికి తాము ఎల్లప్పుడు అండగా ఉంటామని ప్రముఖ పారిశ్రా మికవేత్త, జహీరాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ నాయకులు కె.ప్రసాద్‌రెడ్డి అన్నారు. ఫిబ్రవరి 7న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హైదరాబాదులో తలపెట్టిన మందకృష్ణ 'లక్ష డప్పులు.. వెయ్యిగొంతుకలు' కార్యక్రమా నికి సంబంధించి మాదిగ సోదరులకు వంద డప్పుల కొనుగోలు కోసం రూ.50 వేల రూపాయల నగదును ఆయన అందజేశారు. కోహీర్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మాదిగలకు కచ్చితంగా న్యాయం చేస్తుందని, వర్గీకరణ జరిగి తీరుతుందన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పట్లోళ్ల రామలింగారెడ్డి మాట్లాడుతూ.. మాదిగ సోదరులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉం టాన ని.. తనవంతు సహకారం అందిస్తానన్నారు. అలాగే పార్టీ పరంగా మాదిగలకు తోడ్పాటు అందిస్తానన్నారు. వర్గీక రణ కూడా జరుగుతుందన్నారు. అనంతరం పలువురు మాదిగ నాయకుల సమక్షంలో ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షు డు రవి కుమార్‌కు ప్రసాద్‌రెడ్డి రూ.50 వేల నగదు అంద జేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రాందాస్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ముల్తానీ, ఎంపీటీసీలు మల్లన్న పాటిల్, జ్ఞానరత్నం, సంపత్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అనిల్‌కుమార్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రాథోడ్ వినోద్ కుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో దళితులకు తీవ్ర అన్యాయం

- దళితులకు కేటాయించిన నిధులను దళితుల సంక్షేమం, అభివృద్ధికే ఖర్చు చేయాలి
- దేశ వ్యాప్త సబ్ ప్లాన్ అమలు చేయాలి
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మానిక్



నవతెలంగాణ-సంగారెడ్డి

2025-2026 ఆర్థిక సంవత్సరంలో రూ. 50,65,345తో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దళితులకు తీవ్ర అన్యాయమని జరిగిందని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ ఆరోపించారు. ఈ మేరకు సంగారెడ్డి లోని న్యూ బస్టాండ్ వద్ద కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా అతిమేల మానిక్ మాట్లాడుతూ.. దేశంలో 20 కోట్ల జనాభా కలిగిన దళితులకు జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయింపులు జరగలేదన్నారు. కేంద్ర బీజేపీ సర్కార్ గత పదేళ్లుగా కాగితాల్లో అంకెలను పెంచుతూ వాటి ఖర్చును తుంచుతూ దళితులకు అన్యాయమే చేస్తున్నదని విమర్శించారు. 20 శాతం జనాభా కలిగిన దళితులకు 16 శాతం మాత్రమే బడ్జెట్లో కేటాయింపులు జరిగాయన్నారు. స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ కింద రూ.1,68,478 కోట్లు, సంక్షేమ బడ్జెట్లో రూ.13,611 కోట్లు కేటాయించగా.. అంబరిల్లా బడ్జెట్లో రూ.9400 కోట్లు కేటాయించా రన్నారు. మొత్తం బడ్జెట్‌లో సుమారు రూ.8వేల కోట్లు రివైజ్ చేశారని.. దాంతో దళితులకు అన్యాయం జరిగిందన్నారు. 2024 -25 బడ్జెట్లో రూ.1,65,597.70 కోట్లు కేటాయించి.. ఇప్పుడు ప్రస్తుతం 2025 -26 బడ్జెట్లో కేవలం రూ.3000 కోట్లు మాత్రమే పెంచారన్నారు. అది కూడా జనాభా దామాషా ప్రకారం పెంచలేదన్నారు. దళితుల బడ్జెట్‌ను అంబ్రరిల్లా స్కీం ప్రకారంగా 102 శాఖల ద్వారా ఖర్చు చేస్తున్నారన్నారు. మొత్తం బడ్జెట్ ను ప్రతి రాష్ట్రానికి ఒక నోడల్ అధికారిని కేటాయించి బడ్జెట్ అంతా ఒకచోట పూల్ చేసి కేవలం దళితుల సంక్షేమం కోసమే వారి ప్రత్యక్ష ప్రయోజనాల కోసమే ఖర్చు చేయాలన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం గత పదేళ్లుగా దళితుల బడ్జెట్‌ను దళితేతరులకు ఖర్చుపెట్టిందన్నారు. రోడ్లు భవనాలు పార్కులు వాటన్నిటి అభివృద్ధి కోసం దళితుల బడ్జెట్ను ఖర్చు పెట్టారనివిమర్శించారు. దళితుల విద్యా వైద్యం ఉపాధి మంచినీటి సౌకర్యం రహదారుల సౌకర్యం విద్యుత్ దీపాల సౌకర్యం కోసం దళితుల బడ్జెట్ ను ఖర్చు చేయాలన్నారు. దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలు చేయకపోవడం వల్ల దళితులకు జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించబడటం లేదన్నారు. దళితులు నేటికీ అక్షరాస్యతలో 64శాతం దగ్గరే ఆగిపోయారని.. వారి అక్షరాస్యత అభివృద్ధి కోసం చేసింది శూన్యమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దళిత మహిళలు 30 శాతం అక్షరాస్యతే కలిగి ఉన్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కనీస ప్రాథమిక సౌకర్యాలకు నోచుకోకుండా ఇల్లు ఉపాధికి నోచుకోవడం లేదన్నారు. దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ను అంకెల్లో పెంచుతూ వాటిని ఖర్చు చేయడంలో ఘోరంగా విఫలమవుతుం దన్నారు. మొత్తం దశాబ్దకాలంలో కేంద్ర బీజేపీ సర్కార్ దళితుల కోసం కేటాయించిన బడ్జెట్ ఖర్చు చేసిన నిధులు దళితుల సంక్షేమానికి జరిగిన ప్రయోజనాలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. అశోక్ జిల్లా నాయకులు దత్తు, నితిన్, శ్రీహరి, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి మొండిచేయి



నవతెలంగాణ-సంగారెడ్డి

కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి మొండిచేయి చూపిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ ఆరోపించారు. కేంద్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి నిధుల కోతకు నిరసనగా ఆదివారం సంగారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ.. విద్యను కార్పోరేట్, ప్రయివేటు రంగానికి దారాదత్తం చేయడానికి బడ్జెట్‌లో చర్యలు తీసుకున్నదని దుయ్యబట్టారు. జీడీపీలో 0.5శాతం విద్యారంగానికి ప్రతిపాదించిన దానికంటే.. బడ్జెట్‌లో 2శాతం తక్కువ కేటాయిం పులతో 'సమ్మిళిత వృద్ధి' అనే వాగ్దానం విఫలమైందన్నారు. పీఎం-పోషన్ పథకం (మధ్యాహ్న భోజన పథకం కూడా అత్యంత తక్కువ నిధులు కేటాయించిన దానిలో ఉంది అని గతం కంటే విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులో నామమాత్రంగా రూ. 0.2శాతం పెరిగిందన్నారు. 1,2467.39 కోట్ల నుండి రూ. 1,2500 కోట్లు మాత్రమే విద్యారంగానికి నిధులు పెరిగాయన్నారు. జూన్ 2024లో వచ్చిన పోషన్ ట్రాకర్ డేటా ప్రకారం.. భారతదేశంలో 17 శాతం (2.7 కోట్ల మంది పిల్లలు) తక్కువ బరువుతో, 36 శాతం మంది మందగించి, 6 శాతం మంది ఎలాంటి అవకాశం అందకుండా వృథాగా ఉన్నారని వెల్లడించింది, ఈ లెక్కన ప్రస్తుతం కేటాయించిన కేటాయింపులు ఒక పిల్లవాడికి 5 పైసల మాత్రమే పెరిగాయన్నారు. అంగన్‌వాడీ పథకానికి కూడా ఇదే విధమైన తగ్గింపులు బడ్జెట్లో ఉన్నాయన్నారు. ఇప్పటికే పాఠశాల విద్యకు దేశంలో నిధుల కొరత తీవ్రంగా వేధిస్తుందని.. ఈ నేపథ్యంలో, పాఠశాల విద్యకు రూ.73,008 కోట్ల నుంచి రూ.78,572 కోట్లకు నిధుల కేటాయింపు చేశారన్నారు. నిధులు 500 కోట్లు పెంచిన సవరించిన అంచనాల్లో తగ్గించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఉన్నత విద్య కోసం కేవలం 5శాతం మాత్రమే పెరుగుదల మాత్రమే ఉన్నదన్నారు. వాస్తవానికి, ఈ సంవత్సరం బడ్జెట్‌లో ఉన్నత విద్య వాటా 1శాతం కంటే తక్కువగా ఉందన్నారు. కానీ వ్యయాన్ని చూసినప్పుడు అంచనాలు మరింత మసకబారుతున్నాయన్నారు. ఆరెస్సెస్ భావాజాలానికి అనుగుణంగా వేద విద్య పేరుతో తీసుకున్న ఈ చర్యలు చాలా ఖచ్చితంగా ఒక సైద్ధాంతిక ఎత్తుగడ, నకిలీ సైన్స్ సంఘ్ సంస్కరణలు, వక్రీకరించిన చరిత్ర సంస్కృతీ సంస్కరణల వైపు చూపుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ఇచ్చిన హామీలైన జిల్లాకో నవోదయ విద్యాలయం, సైనిక పాఠశాలలు, ఏకలవ్య పాఠశాల, ములుగు ట్రైబల్ యూనివర్శిటికి నిధులు కేటాయింపు లాంటి వాటికి చోటులేదన్నారు. ఈ చర్యలకు వ్యతిరేకంగా విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి.రాజేష్, ఉపాధ్యక్షులు హరిష్, వాణిలు, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు అర్జున్, విష్ణువర్ధన్, నాయకులు మల్లేశం, దుర్గ ప్రసాద్, రవి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ప్రాజెక్టుల సాధనకు ఎంపీలు కృషి చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

రైల్వే ప్రాజెక్టుల సాధనకు పార్టీలకు అతీతంగా కేంద్రం పై ఎంపీలు ఒత్తిడి తేవాలని ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన 2025 బడ్జెట్‌లో తెలంగాణకు కొత్త రైల్వే ప్రాజెక్టులు, లైన్‌లు లేకపోవడం అన్యాయవన్నారు. అదేవి ధంగా పటాన్చెరు నుండి సంగారెడ్డి మీదుగా మెదక్ వరకు రెండు దశాబ్దాలకు పైగా ఇక్కడి ప్రజలు చేస్తున్న డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో తెలంగాణకు ముఖ్యంగా సంగారెడ్డి మెదక్ జిల్లాల ప్రజలకు నిరాశే మిగిల్చి ందన్నారు. ఇప్పటికైనా తెలంగాణకు చెందిన ఎంపీలు పార్టీలకు అతీతంగా కేంద్రం నుంచి రైల్వే, ఇతర ప్రాజెక్టు ల అభివృద్ధి కోసం కేంద్రం నుండి నిధులు వచ్చేలా దీర్ఘ ఖాలిక పోరాటం చేయాలని కోరారు. తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న రైల్వే లైన్‌ల సాధనకు, ఆర్‌ఆర్‌ఆర్‌తో పాటు నిమ్జ్ లాంటి ప్రాజె క్టులు తొందరగా పూర్తి చేయడానికి కేంద్రం నుంచి నిధులు రాబట్టేందుకు రాష్ట ప్రభుత్వం అన్ని పార్టీల ఎంపీలతో కలసి కృషి చేయాలన్నారు.

అస్తవ్యస్తంగా భగీరథ నీటి సరఫరా

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండల పరిధిలోని మిర్జాపూర్(బి), కల్‌బెమల్, మామిడ్గి, న్యామతాబాద్, మెటల్‌కుంట తదితర గ్రామాల్లో మిషన్‌భగీరథ నీటి సరఫరా అస్తవ్యస్తంగా మారింది. గ్రామాల్లో మిషన్ భగీరథ నీటి నల్లాల బిగింపు లేకుండా ఉన్నాయని.. దాంతో తీవ్ర ఇబ్బందులు పడు తున్నాయని గ్రామప్రజలు వాపోతున్నారు. అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో గ్రామాల్లో మంచినీటి సరఫరా పూర్తిగా అస్తవ్యస్తంగా మారుతున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. నామమాత్రంగా జిల్లా అధికారులు సందర్శించడమే తప్పా.. సమస్యలు పరిష్కరించడం లేదని మండిపడుతున్నారు. కొత్త కాలనీలకు నీటి సరఫరా.. నల్లా కనెక్షన్ బిగింపు చేపట్టాలని పలువురు డిమాండ్ చేశారు.

IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE AT: SANGAREDDY
O.S.NO. 279 OF 2024
BETWEEN:
Smt. YadlapatiLatha and another ...Plaintiffs
AND
Smt. YadlapatiMalathi and others ....Defendants

NOTICE

To,
To whom so ever concerned

Whereas the Plaintiff filed above suit for Declaration of Legal Heirs of Late Yadlapati Venkata Krishna Rao (Y V Krishna Rao) claiming that, the plaintiffs are the rightful legal heirs. The above case is posted for 24.02.2025 for you appearance. On the said date in above said court you have to appear either in person or through Advocate, if you fail to appear before the said bourt in any reason the suit shall be decided on merits.

//BY ORDER OF THE COURT//
M. GOVARDHAN, MOHAMMED ADIL, G.RAKESH, K.VENKATESH, D.NAGAIAH
Advocates
Sangareddy

IN THE COURT OF THE HON'BLE IX ADDL. DISTRICT & SESSIONS JUDGE, RANGA REDDY DISTRICT, AT L.B.NAGAR
O.S.No.637 OF 2022
Between:
Sri S. Syam Prasad ...Plaintiff
And
Smt.Kasala (Akula) Pentamma and others ...Defendants
To,
Sri Bhooma Anjajah, (Defendant No.7) S/o. Late Gandaiah, Aged about 57 yrs, Occ: Business, R/o.H.No.2-44, Indrakaran Village, Sangareddy Mandal, Medak District.

Whereas the plaintiff herein have instituted the above suit OS No.637/2022 for declaration of Title and the above suit is posted to **10.02.2025** for your appearance. Take notice that, if you have objections, you may appear before the IX Addl. District & Sessions Judge, Ranga Reddy District, on **10.02.2025** at 10.30 a.m. either in person or through a counsel duly instructed, failing which the matter will be decided on merits.

(BY ORDER OF THE COURT)
N.VENKATESWARA RAO
B.SRIDEVI
ADVOCATES & ASSOCIATES
HYDERABAD
Ph.9912111249

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, AT: SANGAREDDY
O.S.NO. 1384 OF 2021
BETWEEN:
Sri. Mangali Vinod, ...Plaintiff
AND
Sri. Ratan Singh ....Defendant.

NOTICE

To,
Sri. Ratan singh S/o. Sri.Mehar Singh,Aged 83 years, Occ: Employee, R/o. H.No. 3-104/62, Gautam Nagar, Patacnheru Village and Mandal, Sangareddy District Telangana State.

Whereas the Plaintifffiled in the above Suit for Specific performance of Agreement of sale deed filed against the Defendants over the suit schedule property. And said above O.S No. 1384 of 2021. Is posted on 18-02-2025 at 10-30 am for your appearance is required. On the said date and time in above said Court, you have to appear either in person or through Advocate, if you fail to appear before above said court, in any reasons the O.S No. 1384 of 2021 shall be decided on merits.

//BY ORDER OF THE COURT//
M. GOVARDHAN, MOHAMMED ADIL, G.RAKESH,
Advocates,
Sangareddy.

IN THE COURT OF THE HON'BLE IX ADDL. DISTRICT & SESSIONS JUDGE, RANGA REDDY DISTRICT, AT L.B.NAGAR
I.A.NO.330 OF 2022
IN
O.S.NO.637 OF 2022
Between:
Sri S. Syam Prasad ...Petitioner/Plaintiff
And
Smt. Kasala (Akula) Pentamma and others ...Respondents/Defendants
To,
Sri Bhooma Anjajah, (Respondent/ Defendant No.7) S/o. Late Gandaiah, Aged about 57 yrs, Occ: Business, R/o.H.No.2-44, Indrakaran Village, Sangareddy, Mandal, Medak District.
Whereas the Petitioner/plaintiff herein have instituted the above IA No.230 of 2022 in OS No.637/2022 for Interim Injunction and the above IA is posted to 10.02.2025 for your appearance. Take notice that, if you have objections, you may appear before the IX Addll. District & Sessions Judge, Ranga Reddy District, on 10.02.2025 at 10.30 a.m. either in person or through a counsel duly instructed, failing which the matter will be decided on merits.

(BY ORDER OF THE COURT)
N.VENKATESWARA RAO
B.SRIDEVI
ADVOCATES & ASSOCIATES
HYDERABAD
Ph.9912111249

IN THE COURT OF THE HON'BLEPRINCIPAL JUNIOR CIVILJUDGEAT: SANGA REDDY.
I.A. No. 1604 OF 2019
IN
O.S.No. 6 OF 2018
BETWEEN:
MeesalaNarsimlu & another .....Petitioners/Defendant No.1 & 2
AND
P.Ram Mohan Rao ......Respondent No.1/Plaintiff
K.Laxminarayana & another ...Respondents No.2 & 3/ Defendant No.3 & 4
To,
P.Ram Mohan Rao S/o P. Venkateswara Rao, R/o H.No. 7-58, Block 3,4,5, Isnapur Village, Patancheru Mandal, Sangareddy Dist.

NOTICE

Take notice that the above-named Petitioners/Defendants No. 1 & 2filed the above Interlocutory Application vide I.A.No.1604 of 2019 in O.S.No.6 0f 2018against the above said you/plaintiff and other Defendants seeking to condone the delay of 270 days in filing the petition seekingset aside ex-parte judgment and decree dated 28-09-2018 made in O.S.No. 6 of 2018 on the file of Hon'ble principal junior civil judge, at Sanga reddy in respect of the suit schedule property i.e., all that the ACC shed bearing door No. 7-55/1 constructed on open plot No.13 in Sy. No. 244 admeasuring 300 Sq.yds equivalent to 250.83 Sq. metres Situated at Isnapur Village, Patancheru Mandal, Sangareddy District, TG The said I.A is posted to 07.02.2025 at 10:30 A.M for yourappearance by person or through an advocate, failing which the I.A will be decided in your absence on merits against you.

// BY ORDER OF COURT //
C.VIKRAM,
(EN.RL.TS/1118/2008)
Advocates
Sangareddy

SUMMONS FOR THE APPEARANCE OF THE OPPONENT BEFORE THE HON'BLE DY. CHIT REGISTRAR / ARBITRATOR MEDAK AT: PATANCHERU
(Application for reference of a Dispute to Arbitration)
FILE NO.DR/CF/No.216 OF 2024
Between:-
Gowri Renuka Chit Funds Private Limited, Sangareddy. ....Disputant
AND
Mr. Lunavath Ravi and Others .....Opponents
To,
1. Mr. Lunavath Ravi S/o L Samya, Aged About: 38 Years, Occ; Dental Doctor, M/s Smile Dental Clinic, Beside: Bus Station, Sadashivapet Town and Mandal, Sangareddy District - 502 291. R/o H.No.2-3/124, Idia Colony, Near S.T.Rita School, Miyapur, Hyderabad - 500 049. Cell: 9381817528.
2. Mr. V Kishan S/o V Ramdhan Naik Aged about: 29 Years, Occ: Branch Postmaster Employee ID: 50468731, O/O The Superintentdent Of Post Offices Bidar Division Bidar District -585 401, R/o H No: 7-95, Challagidda Thanda, Mandal Narayankhed Sangareddy District - 502 286. Cell 9550994087.
.....Opponent No.1 & 2

WHEREAS Gowri Renuka Chit Funds Private Limited, Sangareddy has instituted a Dispute/Suit against you for recovery of an amount of Rs.2,56,512/- (Rupees Two Lakhs Fifty Six Thousand Five Hundred and Twelve Only) towards due of chit installments. You are hereby summoned to appear in the above Chit Registrar in person or by a pleader duly instructed and able to answer all material questions relating the suit on 24/02/2025 (MONDAY) by 11:00 AM and you are directed to appear before the above Chit Registrar.

Take notice that in default of appearance on the day before mentioned the suit will be heard and determined in your absence.

//BY ORDER OF THE DY. REGISTRAR OF CHITS//
M/s. Sri Vilas Shastry
Mrs. R Gouthami
Advocates - Sangareddy.

తుంబురేశ్వర జాతర మహెూత్సవ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-టేక్మాల్

మండల పరిధిలోని వేల్పుగొండ గ్రామంలోని క్రీస్తు శకం 11వ శతాబ్దానికి చెందిన కాకతీయుల కాలంనాటి చారిత్రాత్మక కట్టడమైన శ్రీ తుంబురీశ్వర ఆలయ (జాతర) ఉత్సవాలను ప్రతి సంవత్సరం మాఘ మాసంలో ఐదు రోజులపాటు నిర్వహిస్తారు. ఈ జాతర మహెూత్సవాల కరపత్రాలు, వాల్ పోస్టర్ ను గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ పెద్దల సమక్షంలో ఆదివారంమ ఆవిష్కరించారు. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం మాఘ మాసంలో ఈ నెల 09 నుంచి మొదలుకొని 13 వరకు ఉత్సవాలు కొనసాగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ గ్రామ పెద్దలు రాజ్ కుమార్, నర్సింలు, సంగయ్య, కృష్ణమూర్తి, శ్రీరాములు, విటల్, రమేష్ గౌడ్, రాములు,నారాయణ, అంజయ్య, బాలయ్య వసంత్ కుమార్, లక్ష్మణ్ రాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సేవాలాల్ 3వ వార్షికోత్సవం




నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని శౌకత్ పల్లి తండాలో సేవాలాల్ మూడవ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ గుడికి మడవత్ రాజు కిరీటాన్ని అందించారు. తండాలోని బంజారాలు బోనాలు తీస్తూ అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడి పూజారి దేవుల మహారాజ్, ఎం లాల్య, ఏం. పత్తి నాయక్, ఎం. మేగ్యా , ఆర్ లాలు, ఎం మాన్య , ఎస్.కన్య , భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షలలో పదిమందైన ఫస్ట్ క్లాసులో పాసయ్యేనా

- గతంలో పేలవంగా ఫలితాలు
- పదో తరగతి విద్యార్థులలోనే లోపమా....?
- పాఠాలను బోధించే ఉపాధ్యాయులదే అలసత్వమా...?
- ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడమే కారణమా..



164

నవతెలంగాణ-శివ్వంపేట

కష్టపడి ఇష్టంగా చదివి పదో తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని, అందుకు తల్లిదండ్రులు విధిగా తమ పిల్లల్ని ప్రతి రోజు పాఠశాలకు పంపాలని జిల్లా కలెక్టర్ పదే పదే పత్రికల ద్వారా, సోషల్ మీడియా ద్వారా సూచనలు చేస్తున్నప్పటికి ఈ సారైన పది పరీక్షలలో పది మంది విద్యార్థులైన జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో ఫస్ట్ క్లాసులో పాసవుతారా అని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నో ఏండ్లుగా పదో తరగతి పరీక్షలు మండలం నుంచి విద్యార్థులు రాస్తున్నా గాని 10/ 10 జీపీఏ సాధించింది తక్కువనే చెప్పాలి. మండలంలో పిల్లుట్ల, రత్నాపూర్, శివ్వంపేట, చెంది, దొంతి, పాంబండ, కొంతాన్ పల్లి, గోమారం, పెద్దగొట్టిముక్కుల, చిన్నగొట్టిముక్కులలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, గూడూరులో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఉన్నాయి. ఇందులో ఇప్పటి వరకు జరిగిన పదో తరగతి పరీక్షలలో 10/10 ఒకరిద్దరు తప్ప టాపర్‌లుగా నిలిచిన దాఖలాలు లేవనే చెప్పక తప్పదు. ప్రస్తుతం 262 మంది బాలురు, 252 మంది బాలికలు మొత్తం 514 మంది విద్యార్థులు పదో తరగతి చదువుతున్నారు. మరి ఈ ఏడాది ఎంత మంది ఫస్ట్ క్లాసులో పాసవుతారో వేచిచూడాల్సిందే మరి.

పది విద్యార్థులలోనే ఏమైనా లోపమా

పదో తరగతి పరీక్షలలో విద్యార్థులు ఫస్టు క్లాసులో పాసవడం లేదంటే అది విద్యార్థులోనే ఏమైనా లోపముందా..? సెల్‌ఫోన్‌లు, బైక్‌లు, టీవీలు, చెడు స్నేహం ఇవేమైన పది విద్యార్థులపై ప్రభావం చూపుతున్నాయా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. పాఠశాల నుంచి ఇంటికి వెళ్లిన విద్యార్థులను తల్లిదండ్రులు పట్టించుకోవడం లేదా. ఇవన్నీ ఉన్నాగాని సగానికి సగం మందైన టాపర్‌గా నిలవాలి కదా. మరి ఇంకేముందో మతలబు.

భోదించే ఉపాధ్యాయులదే అలసత్వమా..

వార్షిక పరీక్షలకు పది విద్యార్థులను సిద్ధం చేస్తున్న ఉపాధ్యాయులు వాళ్లను మండలం నుంచి 20 మందిని టాపర్‌లుగా నిలబెడితేనే విద్యార్థుల తల్లిదండ్రులు మురిసిపోతారేమో. ఎందుకు పది మంది విద్యార్థులు జిల్లా టాపర్‌లుగా నిలవడం లేదు. ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలు, ప్రతిభ కలిగిన క్వాలిఫైడ్ ఉపాధ్యాయులతో విద్యాభోదన చేస్తున్నామని ఉదరగొట్టే ఉపన్యాసాలు చెపుతున్న అధికారులు పది పరీక్షల ఫలితాలపై ఎందుకు మాట్లాడడం లేదు. పాఠశాలకు ఆలస్యంగా వెళ్లడం, పాఠ్యంశాలను విద్యార్థులకు అర్థమయ్యేలా చెప్పకపోవడం, ఉపాధ్యాయులు పాఠశాలలో సెల్‌ఫోన్‌లలో రియల్ ఎస్టేట్, యూనియన్ విషయాలపైనే ఎక్కువ దృష్టి పెట్టి, విద్యార్థులు చదివితే మాకేంటి, చదవకపోతే నష్టమేంటి అనే ధోరణి, పాఠశాలకు వచ్చామా, వెళ్ళమా.. ఉన్నతాధికారులు ఇక్కడికేం రారని, వచ్చిన అంతా బాగుందనిపిస్తాములే అనే అలసత్వం వల్లనే ఫలితాలు ఇలా ఉంటున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బాధ్యత కలిగి ఉండాలి



ఎంఈఓ.. బుచ్చనాయక్

పదో తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు రావడానికి గత మూడు సంవత్సరాల పరీక్ష పేపర్లు తెప్పించి అందులో ప్రశ్నలకు జవాబులు నేర్పిస్తున్నాం. మ్యాప్స్, గ్రాఫ్స్‌పై ఎక్కువ శ్రద్ధ పెట్టాం. ఉపాధ్యాయులు సరళీకృతంతో పాఠాలు బోధించాలి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలసి పనిచేస్తేనే అద్భుత ఫలితాలు సాధించొచ్చు. ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేస్తున్నాం.

కర్షకుల సేవలో సహకార సంఘం



నవతెలంగాణ -వెల్దుర్తి

20 ఏళ్లుగా కర్షకుల సేవలో తరిస్తూ వారికి భరోసా కల్పిస్తూ వెల్దుర్తి మండల కేంద్రంలో సహకార సంఘం స్వల్ప, దీర్ఘకాలిక రుణాలు అందిస్తూ పాలకవర్గం ప్రత్యేక చొరవతో సంఘం లాభాల బాట పట్టింది. ఈ క్రమంలోనే సొంత భవన నిర్మాణం చేపట్టడం జరిగింది. సంఘం తన పరిధిలోని గ్రామాలకు చెందిన 4,500 రైతులకు సేవ చేస్తూ 4300 మంది రైతులు సభ్యత్వం కలిగి ఉన్నారు. సంఘం ద్వారా ఇప్పటి వరకు స్వల్పకాలిక రుణాలు 14 కోట్ల పంట రుణాలు, దీర్ఘకాలిక రుణాలు మూడు కోట్ల రుణాల అందించారు. సక్రమంగా చెల్లింపులు చేయడంలో లాభాల బాటలో పయనిస్తుంది.

పాలకవర్గం ప్రత్యేక చొరవ

2005 నుంచి వరుసగా మూడు సార్లు వెల్దుర్తి సహకార సంఘానికి చెందిన తిరుమల అనంతరెడ్డి చైర్మన్‌గా ఎన్నికయ్యారు. మూడు పర్యాయాలు ఆయన హయాంలోనే పాలకవర్గం ప్రత్యేకంగా కృషి చేసి వివిధ వ్యాపారాలు నిర్వహించారు. రైతులకు అపారమైన ఎరువులు, విత్తనాలను అందిస్తున్నారు. అంతేకాకుండా గ్రామాల్లో ఖరీఫ్, రబీ సీజన్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ మద్దతు ధర అందిస్తున్నారు. కమిషన్ రూపకంగా వచ్చిన డబ్బులతో సంఘం ఆర్థికంగా బలపడుతుంది. సొసైటీలో పని చేస్తున్న సిబ్బందికి లాభాల నుంచి వేతనాలు చెల్లిస్తున్నారు.

రూ.9 కోట్లతో భవన సముదాయం

సంఘానికి వచ్చిన లాభాల నుంచి రైతులందరికీ ఉపయోగపడేలాగా వెల్దుర్తి నుంచి మెదక్ వెళ్లే రహదారికి పక్కన మండల కేంద్రంలో భవన సముదాయమును నూతనంగా నిర్మాణం చేపట్టడం జరిగింది దుకాణాల సముదాయం ప్రక్కన డీసీసీ బ్యాంకు సొంత కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగింది. శెట్టిపల్లి కలాం గ్రామంలో 1500 మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణం, బండపోసంపల్లి గ్రామంలో 23 టన్నుల గోదాంతో పాటు భవన సముదాయం ఏర్పాటు చేశారు. కుకునూరు గ్రామంలో 250 మెట్రిక్ టన్నుల గోదాం, దామరంచలో 200 మెట్రిక్ టన్నుల గోదాం, మంగళపర్తిలో 200 మెట్రిక్ టన్నుల గోదాం, సంఘం ద్వారా ఏర్పాటు చేశారు.

భవిష్యత్తులో సంఘం అభివృద్ధి కోసం ప్రభుత్వం ద్వారా ఐదు ఎకరాల స్థలం శెట్టిపల్లి గ్రామంలో కొనుగోలు చేశారు. మానేపల్లి గ్రామంలో మూడు ఎకరాలు, మన్నె వారి జలాల్పూర్ గ్రామంలో మూడు ఎకరాలు, సంఘం అభివృద్ధి కోసం స్థలాలను సేకరించారు.

రూ.2.50 కోట్ల లాభాల్లో సహకార సంఘం



తిరుమల అనంతరెడ్డి
సహకార సంఘం అధ్యక్షుడు

కర్షకులకు అందుబాటులో ఉండే విధంగా నూతన భవనాన్ని తీర్చిదిద్దాం ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వల్ప, దీర్ఘకాలిక రుణాలు అందిస్తున్నాం. పాలకవర్గ సభ్యుల సహకారంతో లాభాల బాటలోనికి పయనిస్తున్నాం. సహకార సంఘం రూ.2.50 కోట్ల లాభాల్లో కొనసాగుతుంది.

పాంబండ జాతర ఉత్సవాలకు ఆర్థికసాయం



నవతెలంగాణ- శివ్వంపేట

మండలంలోని పాంబండ గ్రామంలో ఈ నెల 23 నుంచి జరగనున్న శ్రీమల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలకు తనవంతు సహకారంగా శివ్వంపేట పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి ఆదివారం రూ. 20 వేలను వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డితో కలిసి యాదవ సంఘం సభ్యులు, జాతర నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ తన సంపాదనలో కొంత దేవాలయాల నిర్మాణాలు, గ్రామాలలో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సహకారం అందిస్తానన్నారు. గ్రామంలో మంచినీటి సమస్యకు, బాధిత కుటుంబాలకు సహాయం అందిస్తున్న వెంకట్రాంరెడ్డి అడిగిన వెంటనే కాదనకుండా మల్లిఖార్జున స్వామి జాతర ఉత్సవాలకు ఆర్థికసాయం అందజేసిందుకు పాంబండ గ్రామస్తుల తరుపున, యాదవ సంఘం సభ్యుల తరుపున పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాయిని వేణుగోపాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ప్రవీణ్, శ్రీధర్, భాను, తదితరులు పాల్గొన్నారు.

పుస్తెమట్టెలను అందించిన నవీన్ గుప్త



నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలోని శబాష్ పల్లి గ్రామానికి చెందిన గుండె సునీతా కూతురు భవాని వివాహానికి ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి మామిడి నవీన్ గుప్త పుస్తెమట్టెలను అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అయ్యగారి యాదగిరి, జోడు సత్యనారాయణ చేతులమీదుగా వధువు కుటుంబ సభ్యులకు పుస్తెమట్టెలను అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ గుప్త మాట్లాడుతూ తనకు సంపాదనే ముఖ్యం కాదని, భగవంతుడు తనకిచ్చిన దాంట్లో కొంత పేదింటి ఆడపిల్లల వివాహాలకు తనవంతు సహకారం అందిస్తానన్నారు. గ్రామానికి ఏదడిగిన కాదనకుండా సహకారం అందిస్తున్న సీనియర్ నాయకులు నవీన్ గుప్త పేదింటి ఆడపిల్ల పెండ్లికి పుస్తెమట్టెలు అందించడం పట్ల ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు జోడు సత్యనారాయణ, అయ్యగారి యాదగిరి, నర్సిములు, గంట నర్సిములు, అయ్యగారి ప్రశాంత్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

పిల్లుట్లలో అంగరంగ వైభవంగా అగ్నిగుండాలు

- కమనీయంగా మల్లన్న కళ్యాణం



నవతెలంగాణ-శివ్వంపేట

గత రెండు రోజులుగా మండలంలోని పిల్లుట్ల గ్రామంలో నిర్వహిస్తున్న మల్లన్న జాతర ఉత్సవాలలో భాగంగా ఆదివారం యాదవ సంఘం ఆధ్వర్యంలో స్వామివారి అగ్నిగుండాలు అంగరంగ వైభవంగా సాగాయి. అనంతరం స్వామివారి భక్తుల కోలాహలం మధ్య మల్లన్న, క్యాతమ్మ కళ్యాణం కమనీయంగా సాగింది. సాధుల్ నగర్ ఒగ్గు కళాకారుల కథలను ఓపికగా వింటూ స్వామివారి కళ్యాణాన్ని భక్తులు ఆసక్తిగా తిలకించి, కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. జాతర ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరు కాగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు మంగళపర్తి నాగయ్య, బబ్బురి మల్లేష్, బిక్షపతి, మల్లయ్య ఆయిలయ్య,నాగయ్య, అంజయ్య,గోనయ్య, నర్సిములు, కిష్టయ్య, బబ్బురి రాములు, మానయ్య,శ్రీనివాస్, వెంకటేష్ యాదవ్, మహేష్, శ్రీశైలం,స్వామి,మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

హవేళి ఘనపూర్ మండలం సర్దన గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ రాజేశ్వరరావు తండ్రి సర్వోత్తమ్ రావు శనివారం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి ఆదివారం సర్ధన గ్రామానికి వెళ్లి రాజేశ్వర్ రావును, కుటుంబ ష్టసభ్యులను పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించారు. ఆమె వెంట జెడ్పీ మాజీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాధాకృష్ణ యాదవ్, మండల నాయకులు సతీష్ రావు, సాప సాయిలు, డప్పు వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

హవేలీ ఘనాపూర్ మండలంలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన గులకుంట్ల మంజుల, కమ్మరి కృష్ణమూర్తి, శుక్లల్ పేట్ తండా రౌజ్య అనారోగ్యంతో గత నెలలో మృతి చెందారు. లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఒక్కొక్క కుటుంబానికి రూ.5000/-ల ఆర్థిక సహాయం, బియ్యం, నిత్యావసర వస్తువులు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు ఆర్థిక సహాయం చేయడం వల్ల సంతృప్తినిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నోముల శ్రీకాంత్, మెదక్ మాజీ వైస్ ఎంపీపీ దుంబాల శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్యాల శ్రీనివాస్, మల్లేష్, సురేష్ నాయక్, కృష్ణ, శంకర్, మంజుల, సిద్దగౌడ్, వెంకటి, కమ్మరి శంకర్, రాజు, నర్సిములు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

అబాకస్ పరీక్షలో శ్రీజ స్టేట్ ఫస్ట్



నవతెలంగాణ-పాపన్నపేట

రాష్ట్ర స్థాయి అబాకస్ పరీక్షలో పాపన్నపేట శ్రీ విద్య స్కూల్ విద్యార్థిని శ్రీజ ప్రథమ ర్యాంక్ సాధించారు. హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలు ఆదివారం నిర్వహించారు. ఈ పోటీలో 600 పాఠశాలకు చెందిన 780 మంది విద్యార్థులు పాల్గొన్నారు. స్టార్ జూనియర్ క్యాటగిరిలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 71 పాఠశాలలు 142 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా శ్రీ విద్యా పాఠశాల విద్యార్థిని శ్రీజ మొదటి ర్యాంక్ సాధించారు. అలాగే జూనియర్ లెవెల్ పరీక్షలో షిజ తనహి, సీనియర్ లెవెల్‌లో అష్ష రాష్ట్ర స్థాయి పరీక్షలో పాల్గొనగా వారు కన్సోలేషన్ బహుమతి సాధించారు. రాష్ట్ర స్థాయిలో జరిగిన పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ ర్యాంక్ సాధించిన శ్రీజను పాఠశాల ప్రినిపల్ రవీందర్ గుప్తా, కరస్పాండెంట్ నీతలాక్షప్ప, సుమన్, ఉపాధ్యాయురాలు స్రవంతి, ప్రియాంక, దుర్గ, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

యువతకు మరింత సహకారం అందిస్తాం

- పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి



నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలోని అన్ని గ్రామాలు, గిరిజన తండాలలోని యువతకు తనవంతు సహకారం తప్పకుండా అందిస్తానని శివ్వంపేట పీఏసీఎస్ చైర్మన్, కొంతాన్ పల్లి చింతల వెంకట్రాంరెడ్డి అన్నారు. మండలంలోని పోతులబోగూడ గ్రామంలోని యువకులకు రూ.15 వేల విలువ చేసే క్రికెట్ కిట్లను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ ఆటలకు వయసుతో సంబంధం లేదని, పట్టుదలతో ఆడితే ఆటలన్నిటిలో విజయం సాధించొచ్చునని ఆయన తెలిపారు. ప్రతి రోజు యువకులు క్రీడలను ప్రాక్టీస్ చేస్తూ విజయ సాధన వైపు అడుగేస్తూ జిల్లాలో పోతులబోగూడ గ్రామానికి మంచి పేరు, ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆయన సూచించారు. అడిగిన వెంటనే కాదనకుండా క్రికెట్ కిట్ అందించిన పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డికి యువకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నాయిని వేణుగోపాల్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు మంద ప్రవీణ్, కుమ్మరి నర్సిములు, బండి బిక్షపతి, గద్దె వెంకటేష్, గద్దె నెల్లూరు, పత్రాల శ్రీనివాస్, గద్దె గణేష్, పత్రాల అశోక్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, మంద అశోక్, సంజీవ, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ వరం లాంటిది

- బిఆర్ఎస్ నాయకులు మంచ శ్రీరామ్



నవతెలంగాణ-మనోహరాబాద్

మెరుగైన చికిత్సల కోసం కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేసుకొని ఆర్థికంగా ఇబ్బందులు పడే ప్రతి ఒక్కరికి సీఎంఆర్ఎఫ్ ఒక వరం లాంటిదని బిఆర్ఎస్ నాయకులు మంచ శ్రీరామ్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని పరికిబండ, తుపాకులపల్లి గ్రామాలలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి సాకారంతో మంజూరైనా ఆరుగురు లబ్ధిదారులకు సీఎంఆర్ ఎఫ్ చెక్కులను బిఆర్ఎస్ నాయకులు మంచ శ్రీరామ్ అందజేశారు. పరికిబండ, తుపాకులపల్లి గ్రామాలకు చెందిన రావుల ఈశ్వరమ్మ, తుంకుంట.యెల్లమ్మ, పెగూడ.రాజు, కర్మల.నరేందర్ రెడ్డి, యేషాం.స్వరూప, బౌరంపేట.కృష్ణలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు అయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయాన్ని పొంది లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొల్లాబోయిన.నర్సింలు, గాంతి. ఆంజనేయులు, గాంతి.మల్లేష్, కాషా.రాములు, రమేష్, మహేష్, భగవాన్, అశోక్, యెల్లం, బి.శ్రీరామ్, ఎ.ప్రవీణ్ జి.మహేష్, ప్రభాకర్, నరేందర్, వెంకటేష్, రాజమల్లయ్య ప్రభాస్, శ్రీశైలం, నాగరాజు, శ్రీకాంత్, రమేష్, వినోద్ సిద్ధిరాములు, స్వామి, ప్రవీణ్. లబ్ధిదారులు నాయకులు పాల్గొన్నారు.

వాలీబాల్ క్రీడాకారునికి ఆర్థికసాయం



నవతెలంగాణ-శివ్వంపేట

మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని దొంతి గ్రామానికి చెందిన గుణంగారి తారక్ జాతీయ వాలీబాల్ పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త అన్నారు. నేషనల్ వాలీబాల్ పోటీలకు ఎంపికైన సందర్భంగా తారక్‌కు రూ. 5 వేల ప్రోత్సాహకాన్ని నవీన్ గుప్త ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక మారుమూల గ్రామం నుంచి జాతీయ వాలీబాల్ పోటీలకు ఎంపికై శివ్వంపేట మండలం పేరును, తాను పుట్టిన దొంతి గ్రామం పేరును కూడ జాతీయ స్థాయిలో నిలబెట్టినందుకు తారక్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు వంజరి గౌరీశంకర్, వారాల గణేష్, బాసంపల్లి ప్రభులింగం గౌడ్, ఇసారపు రాజు గౌడ్, శేషని అంజనేయులు, ఒర్రె మల్లేష్ యాదవ్, వజ్జ శ్రీనివాస్, లస్కర్ అంజనేయులు, మైనార్టీ నాయకులు షేక్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

అలేఖ్య బ్యాడ్మింటన్ అకాడమీని ప్రారంభించిన సీఐ



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పట్టణంలో అలేఖ్య బ్యాడ్మింటన్ అకాడమీ కోర్టును సీఐ రంగకృష్ణ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ రంగకృష్ణ మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండటానికి క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. బ్యాడ్మింటన్ వంటి ఆటలతో బరువు తగ్గడం, ఫిట్‌గా ఉండే అవకాశాలుంటాయన్నారు. ఈ ఆటతో ఒత్తిడిని తగ్గించుకోవచ్చునన్నారు. మానసికంగా శారీరకంగా దృఢంగా ఉంటారని తెలిపారు. అలేఖ్య బ్యాడ్మింటన్ అకాడమీ యాజమాని ఎలిసన్‌ను సీఐ రంగకృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, మెదక్ సిఐ సందీప్ రెడ్డి, సీఐ సత్యం, ఎస్ఐ జి.శివానందం, అలేఖ్య బ్యాడ్మింటన్ అకాడమీ యాజమాని ఎలిసన్, చిల్డ్రన్స్ హై స్కూల్ అండ్ నోబుల్ కాలేజ్ కరస్పాండెంట్ వరప్రసాదం, అలేఖ్య బ్యాడ్మింటన్ అకాడమీ స్పోర్ట్స్ ఇన్చార్జి కె.మోజెస్, ఆర్థో స్పెషలిస్టు డాక్టరు కొమురయ్య, బాలు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమా లాగా కూలి బీమా ప్రవేశ పెట్టాలి

- డిబిఎఫ్ రాష్ట ఉపాధ్యక్షులు దుబాసి సంజీవ్



నవతెలంగాణ-నిజాంపేట్

ఉపాధి హమీ కూలీలకు భూమి కలిగిన వ్యవసాయ కూలీలకు ఇచ్చే రైతు బీమా మాదిరిగా ఉపాధి హమీ కూలీకి కూలీ బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని డీబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుబాసి సంజీవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని నస్కల్ గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీలోని జాతీయ 19వ గ్రామీణ ఉపాధి హమీ కూలీల దినోత్సవ ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హమీ కూలీలకు పనివద్ద ప్రమాద బీమాను రెండు లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలన్నారు. ఆర్థిక సంవత్సరంలో పనిదినాలను 200 రోజులకు పెంచాలని, రోజుకు సగటున 600 రూపాయల వేతనాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి ఉపాధి హమీ షరతును ఎత్తివేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 53.07 లక్షల జాబ్ కార్డులుంటే 1.10 కోట్ల ఉపాధి కూలీలకు కేంద్రం 9800 కోట్లు అవసరముంటే కేవలం 4,416 కోట్లు మాత్రమే కేటాయించి కూలీలను ఉపాధి హమీ పనుల నుంచి దూరం చేస్తున్నారన్నారు. ఉపాధి హమీ కార్డులను తొలగించకుండా ఉపాధి హమీని కూలీలకు హక్కుగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సిద్దరాములు, సిఐటియు నాయకులు బాలమణి, లక్ష్మా గౌడ్, సిద్ధ రాములు, వెంకట్, శ్రీనివాస్ గౌడ్, సిద్దయ్య జీవన్ గౌడ్ కిష్టయ్య, తలహ, ఇమామ్, జుబేర్, రాజు, పోచమ్మ, జమున, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.


పిబ్రవరి 15న సెలవు దినంగా ప్రకటించాలి



నవతెలంగాణ-శివ్వంపేట

గిరిజనుల ఆరాధ్యదైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి రోజైన పిబ్రవరి 15న ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని మండల బంజారా నాయకులు బానోత్ విజయ్ సింగ్ డిమాండ్ చేశారు. ఆదివారం శివ్వంపేటలో విజయ్ సింగ్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను బంజారాలు ఎన్నో ఏండ్లుగా కోరుతున్నప్పటికి కూడ ప్రభుత్వాలు గిరిజనుల డిమాండ్‌లను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతి సమీపంలో గతంలో బంజారా గురువు హతిరామ్ బావాజీ మఠం ఉండేదని, అందుకు సంబందించిన ఆస్తులు, భూములు ఉండేవని, వెంకటేశ్వర స్వామితో పాచికలు ఆడి, వెంకన్న మనసును దోచుకున్న హతిరామ్ బావాజీ వెంకటేశ్వర స్వామికి మొట్టమొదటి పూజలు చేసిన చరిత్రను కొందరు కావాలనే తొక్కిపెట్టారని, ప్రభుత్వం వెంటనే స్పందించి హతిరామ్ బావాజీ ఆస్తులను పరిరక్షించి, ఆయన చరిత్రను సమాజానికి తెలియజేయాలని డిమాండ్ చేశారు. లక్కీషా బంజారా గురువుకు గతంలో ఢిల్లీ పరిసర ప్రాంతంలో వేల ఎకరాల భూములు, ఆస్తులు ఉండేవని, ఆయన మరణానతరం భూములు అక్రమంగా కబ్జాకు గురయ్యాయని, ప్రస్తుత నూతన పార్లమెంట్ భవనం లక్కీషా భూములలోనే ప్రభుత్వం నిర్మించిందని, లక్కీషా బంజారా విగ్రహాన్ని పార్లమెంట్‌లో ప్రతిష్టించాలని, బంజారాలు మాట్లాడే గోర్ భోలి బాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్డ్ లో చేర్చి అధికారికంగా ప్రకటించాలని, తపస్వి రాంరావ్ మహారాజ్ కు భారతరత్న అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

గురుకుల పాఠశాల విద్యపై ప్రత్యేక దృష్టి



- టీజీఆర్జెసి (బాలుర) ప్రిన్సిపల్ పి.బి.మురళి



నవతెలంగాణ-తూప్రాన్

పాఠశాల విద్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని టీజీఆర్జెసి (బాలుర) ప్రిన్సిపల్ పి.బి.మురళి స్పష్టం చేశారు. ప్రిన్సిపల్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి వివిధ రకాల అంశాలలో గురుకులంలో పలు అభివృద్ధి పనులను చేపట్టారు. గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులను భవిష్యత్తులో భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతామని ప్రిన్సిపల్ తెలిపారు. గురుకుల పాఠశాలకు దాతల సహకారం మరువలేనిదని ఆయన తెలిపారు. గురుకుల పాఠశాలలోని భోజనశాలపై ప్రత్యేక శ్రద్ధతో సంస్థ కార్యదర్శి రమణకుమార్, ఇంజనీర్ యూసుఫ్‌లతో పాటు ఆర్సి భగవాన్, సికింద్రాబాద్ లయన్స్ క్లబ్ ఈస్ట్ జోన్ వారి సహకారంతో సామాగ్రి, గ్యాస్ పొయ్యిలు, సీలింగ్ ఫ్యాన్స్, ఇతర వస్తువులను సమకూర్చామని తెలిపారు. వివిధ స్వచ్ఛంద సంస్థల డొనేషన్ రూపంలో అందించే ఆర్థిక సహాయంతో పాఠశాలలో వసతులను సమకూర్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. అప్పటి జిల్లా కలెక్టర్ రాజార్షి షా, ఆర్డిఓ జయచంద్రారెడ్డి, తహశీల్దార్ విజయలక్ష్మి, మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, ఎంఈఓ (నోడల్ అధికారి) పర్వతీ సత్యనారాయణల సహకారం మరువలేనిదన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ అందించిన రూ 50 వేల ఆర్థిక సహాయంతో పాఠశాలలో అదనంగా మరొక ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. త్వరలో పూర్తికానున్న రూ.25 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న బహుళ అంతస్తు నిర్మాణం పూర్తి కానున్నదని తెలిపారు.

విద్యార్థులకు క్రీడలలో ప్రత్యేక శిక్షణ

గురుకుల పాఠశాలలో పిఈటి ఆధ్వర్యంలో ప్రతిరోజు క్రీడలలో ప్రత్యేకమైన శిక్షణ నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు రన్నింగ్, అసెంబ్లీ గ్రౌండ్ యాక్టివిటీ, ఎక్సర్సైజ్, వాలీబాల్, కబడ్డీ, యోగా వంటి అంశాలపై ప్రత్యేకమైన శిక్షణ అందిస్తున్నారు. సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నారు.

రసవత్తరంగా జరుగుతున్న సీఎం క్రికెట్ కప్ పోటీలు



నవతెలంగాణ-సిద్దిపేట

స్థానిక ప్రొఫెసర్ జయశంకర్ మినీ స్టేడియంలో గడ్డం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి క్రికెట్ కప్ టోర్నమెంట్ విజయవంతంగా కొనసాగుతుంది. ఆదివారం జరిగిన మొదటి మ్యాచ్‌లో విఠలాపూర్, రాంపూర్ జట్లు తలపడగా, రాంపూర్ 7 వికెట్ల తేడాతో గెలుపొందగా, ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ మనోజ్ వరించింది. రెండో మ్యాచ్ అక్కెనపల్లి, తొర్నాల జట్ల మధ్య జరుగగా, అక్కనపల్లి 35 పరుగుల తేడాతో గెలవగా, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సదా అందుకున్నారు. మూడో మ్యాచ్ ఇండియన్ టీం, అడ్వెంచరస్ టీం జట్ల మధ్య జరుగగా, అడ్వెంచర్ టీం 4 వికెట్ల తేడాతో గెలిచింది. ఇందులో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ మనోజ్ దక్కించుకున్నాడు. నాలుగో మ్యాచ్ రాముని పట్ల, వెల్కటూరు టీం జట్ల మధ్య జరుగగా, రాముని పట్ల 57 రన్స్ తేడాతో గెలిచింది. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ కళ్యాణ్ దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు చెంది రెడ్డి నరేందర్ రెడ్డి, శివకుమార్ రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి ఓటే వజ్రాయుధం

-తెలంగాణ సాంస్కృతిక సారథి మొగిలిపాక స్నేహ
-ఓటు హక్కు వినియోగంపై కళాబృందం అవగాహన



నవతెలంగాణ-బెజ్జంకి

ప్రజాస్వామ్యానికి ఓటే వజ్రాయుదమని, ప్రతి ఒక్కరూ విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సారథి మొగిలిపాక స్నేహ సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం ఓటు హక్కు వినియోగం, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. కళాకారులు కందుకూరి శంకర్ బాబు, ఎలగందుల భాస్కర్, ఠాకూర్ మనోహర్ సింగ్, పాతపల్లి సౌమ్య, తీగుళ్ళ అరుణ, ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జీ చింతకింది పర్శరాములు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పల్లా చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-చేర్యాల

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఫ్లెక్సీకి కాంగ్రెస్ నాయకులు చెప్పుల దండ వేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలోని పాత బస్ స్టాండ్ వద్ద ఆదివారం ఎమ్మెల్యే పల్లా చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం చెప్పుల దండ వేసిన వారిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని పోలీస్ స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నా చేస్తున్న వారిని స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అనంతుల మల్లేశం, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప, వైస్ చైర్మెన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మెన్ పుర్మ వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల పరిధిలోని అలిరాజపేట గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మృతి చెందిన రాచమల్ల రాజమ్మ (75) కుటుంబానికి మండల రజక సంఘం నాయకులు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ ఆధ్వర్యంలో పలువురు రజక సంఘం నాయకులు ఆదివారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు రాచకొండ యాదగిరి, వడ్లకొండ శ్రీనివాస్, అక్కారం నరసింహులు, రాచకొండ బాల నరసయ్య రాచమల్ల కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

పేదల పాలిట వరం సీఎం సహాయ నిధి

-తాజా మాజీ ఉప సర్పంచ్ కేశబోయిన ప్రభాకర్



నవతెలంగాణ-దౌల్తాబాద్

నిరుపేదల పాలిట వరంగా సీఎం సహాయ నిధి పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తాజా మాజీ ఉప సర్పంచ్ కేశబోయిన ప్రభాకర్ అన్నారు. ఆదివారం మండలంలోని అప్పాయి పల్లి గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన ముత్తన్న గారి అశోక్ రూ.27,500, కేశబోయిన రేణుక రూ.21 వేలు చెక్కులను అందజేశామన్నారు. నియోజకవర్గంలో ఎవరైనా సరే అనారోగ్యానికి గురైనప్పుడు సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ గ్రామ అధ్యక్షులు కేశబోయిన అంజనేయులు, బీజేపీ నాయకులు రాజోల గణేష్,పరమేశ్వర్, మల్లేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఒకినోవా మార్షల్ ఆర్ట్స్‌లో దుద్దెడ విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-కొండపాక

ఓకినోవా మార్షల్ ఆర్ట్స్‌లో దుద్దెడ గ్రామానికి చెందిన కరాటే విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మోడల్స్ అందుకున్నారు. హైదరాబాద్ కేంద్రంగా ఆదివారం నిర్వహించిన కటాస్ విభాగంలో వడ్లకొండ స్నేహిత్ తేజ్ గోల్డ్ మోడల్ సాధించారు. వి.మోక్షిత్ అదే విభాగంలో గోల్డ్ మెడల్ అందుకున్నారు. ఇదిలా ఉండగా ఆకాంక్ష కటాస్ విభాగంలో సిల్వర్ మెడల్‌తో పాటు స్పెరింగ్ విభాగంలో కాంస్య పథకాన్ని కైవసం చేసుకున్నారు. ఇదిలా ఉండగా నాగశౌర్య కటాస్ భాగంలో సిల్వర్ మెడల్ సాధించారు ఇన్స్ ట్రక్టర్ తిరుపతి నర్సింలు ఈ సందర్భంగా మాట్లాడుతూ..విద్యార్థులలో ఆత్మస్థైర్యం నింపడానికి కారటేను నేర్పిస్తున్నట్లు వివరించారు. మానసిక ఎదుగుదలతో పాటు శారీరక ధృఢత్వం కారాటే అభ్యసించడం ద్వారా సమకూర్తుందని స్పష్టం చేశారు. పథకాలు సాధించిన విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని నర్సింలు పేర్కొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



నవతెలంగాణ-కోహెడ

కోహెడ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997-98లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు. 27 ఏండ్ల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. ఏండ్ల తర్వాత చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూర్వవిద్యార్థులు సన్మానించారు


కరాటే పోటీల్లో సిద్దిపేట విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-సిద్దిపేట

ఆదివారం యూసుఫ్‌గూడా హైదరాబాద్‌లో కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో జరిగిన ఓపెన్ నేషనల్ ఆల్ స్టైల్ ఇన్విటేషన్లు మార్షల్ ఆర్ట్ షాంపియన్షిప్ వారు నిర్వహించిన వరల్డ్ నకాయమ ఫోటోకాన్ కరాటే మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో సిద్దిపేటకు చెందిన స్పార్క్ కూంగ్‌ఫు విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని శిక్షకుడు మాస్టర్ ఎగ్జామినర్ బాలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ కటాస్ విభాగంలో అభినయ్, రిషి చరణ్, రాము, అశ్విత రెడ్డి, ఆశ్రిత, శ్రియన్స్, మహదేవ్, లోక్షిత గోల్డ్ మెడల్ సాధించారని, శ్రీయాన దిత్వయ స్థానం సాధించారని తెలిపారు. వీరేంద్ర, ఆదిత్య రిషి వర్మ, కృతిక్ సాయి, హర్ష ప్రసును తేజ్, వరుణ్ తేజ్, తరుణ్ తేజ్, మోక్ష, వైశాలి, హిమేందురా, కార్తీక్ రెడ్డి, వీరిశాంక్, శ్రియన్స్ లకు బహుమతులు గెలుపొందారని, వీరికి స్పార్క్ అకాడమీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఎస్ రఘునందన్ రెడ్డి అభినందించారని, బహుమతులు అందించినట్లు తెలిపారు.

కార్యకర్తలకు అండగా ఉంటా: బండారు శ్రీకాంత్



నవతెలంగాణ-కొండపాక

కాంగ్రెస్ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని, ఎవరు నిరాశ చెందొద్దు అని కాంగ్రెస్ పీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు అన్నారు . కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్ అధ్యక్షతన మండల పరిధిలోని దమ్మక్కపల్లిలో జరిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కాపాడుకుంటాం అని అన్నారు. ఈ కార్యక్రంలో కాంగ్రెస్ పార్టీ ములుగు మండల్ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, మనోహరాబాద్ మండల్ అధ్యక్షులు మల్లారెడ్డి, సీనియర్ నాయకులు సంతోష్, టీపీసీసీ రాష్ట్ర నాయకులు గోపాల్ రావు, తీగుల్ సర్పంచ్ కప్పర భాను, ఎన్ ఎస్రా యు ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ రాచకొండ, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన పరిశోధనలతోనే దేశ ప్రగతి

- నకిలీ జర్నల్స్‌తో దక్కని పరిశోధన ఫలాలు



నవతెలంగాణ-రాయపోల్

విద్యావ్యవస్థలో ఉన్నత విద్యకు-పరిశోధనలకు సుప్రసిద్ధ నిలయాలు విశ్వవిద్యాలయాలు. ఏ దేశ ఆర్థిక వ్యవస్థకైనా అభివృద్ధికైనా పరిశోధనలే చాలా కీలకం. అందుకే ప్రతి దేశ ప్రభుత్వంలో రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ అనే శాఖ తప్పనిసరిగా ఉంటుంది. విశ్వవిద్యాలయాల విద్యకు భారతదేశం తక్షశిల, నలంద లాంటి విశ్వవిద్యాల యాలతో ప్రపంచంలోనే ఎంతో పేరు సంపాదించింది. అయితే కాలక్రమేనా దేశంలోని పరిశోధనలకు ప్రామాణికత తగ్గుతుంది. దీనికి కారణం పరిశోధకులు అనగా విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు ఒకవైపు అవగాహన లేకుండా మరోవైపు త్వరితగతిన ప్రచురించుకోవాలనే ఉద్దేశంతో నకిలీ రీసర్చ్ జర్నల్స్ యాజమాన్యాల మాటలు నమ్మి అందులో తమ విలువైన పరిశోధన పత్రాలను (రీసెర్చ్ పేపర్స్ లేదా రీసెర్చ్ ఆర్టికల్స్ ను) ప్రచురిస్తున్నారు. అధ్యాపకులు కేవలం పదోన్నతి కోసమో,విద్యార్థులు అయితే పీహెచ్డీల సబ్మిషన్ కోసమో ఐఎస్ఎస్ఎన్ లో ప్రచురిస్తున్నారు. అయితే ఇక్కడ అసలు వచ్చిన సమస్య ఏమిటంటే నిజమైన పరిశోధకులు ఎంతో శ్రమించి నిజంగా పరిశోధన చేసి రాస్తున్న తమ పరిశోధన పత్రాలను ఎలాంటి ప్రామాణికతలేని గుర్తింపులేని ఐఎస్ఎస్ఎన్ జర్నల్స్ లో ప్రచురిసున్నారు. దీనివల్ల ఆ పరిశోధకులకే కాకుండా యూనివర్సిటీలకు దేశానికి రావలసిన పేరు, ఈ పరిశోధనా పత్రాలను ప్రపంచవ్యాప్తంగా ఉండే ఒరిజినల్ పరిశోధకులు తమ రిఫరెన్స్ గా చూసే అవకాశం లేకుండా పోతుంది. అందువల్ల పరిశోధకులు గుర్తించుకోవాల్సిన అంశం ఏమిటంటే ఐఎస్ఎస్ఎన్ నెంబర్ తో పాటు ఆ రీసెర్చ్ జర్నల్సు స్కోపస్ లేదా యూజీసీ-కేర్ లేదా వెబ్ ఆఫ్ సైన్స్ లేదా పీర్ రివ్యూ మొదలైన వాటి లిస్టులో ఉన్నాయా లేదా..? ఈ లిస్టులో ఉన్న రీసెర్చ్ జర్నల్స్‌లో మాత్రమే నిజమైన పరిశోధకులు తమ పరిశోధన పత్రాలను, ఆ జర్నల్స్ లో పలుమార్లు సమీక్షలు చేసిన తర్వాతనే అలాంటి ఆర్టికల్స్ ను ప్రచురించడం జరుగుతుంది. కాబట్టి అధ్యాపకులైన, పరిశోధక విద్యార్థులైన పరిశోధనలు చేస్తున్నప్పుడు ఆర్టికల్స్ ప్రచురిస్తున్నప్పుడు వాస్తవాల ఆధారంగానే తమ ఆర్టికల్స్ ను ప్రచురించుకోవాల్సిన అవసరం ఉన్నది. వ్యక్తికైనా, వ్యవస్థకైనా, దేశానికైనా, యూనివర్సిటీకైనా, ఇలాంటి ఉన్నతమైన ప్రమాణాలతో అందిస్తున్న ర్యాంకులే కీలకం. దీంతో భారతదేశ పరిశోధన ప్రస్థానము మరింత ముందుకు సాగుతూ మన దేశ యూనివర్సిటీలకు, వివిధ సంస్థలకు మంచి ర్యాంకులు, మంచి పేరు రావడానికి అవకాశం ఉంటుంది.

నిజమైన పరిశోధకులకు ఎపిసి చార్జీల సహకారం కావాలి.

నిజమైన పరిశోధనలు చేస్తున్న వారిని ప్రోత్సహించడానికి ఏపిసి (ఆర్టికల్ పబ్లికేషన్ చార్జెస్) చార్జీల సహకారం కావాలి. పరిశోధన పత్రాలను ప్రచురించుకోవాలనుకున్నప్పుడు ఆయా రీసెర్చ్ జర్నల్స్ ఆర్టికల్ పబ్లికేషన్ చార్జెస్ అడుగుతున్నారు. స్కోపస్ లాంటి జర్నల్స్ లో తమ రీసెర్చ్ ఆర్టికల్స్ ను పబ్లిక్ చేసుకోవాలంటే 300 డాలర్ల నుంచి 10 వేల డాలర్ల వరకు అనగా రూ.25 వేల నుంచి రూ.9 లక్షల వరకు ఏపీసి చార్జీలను వసూలు చేస్తున్నాయి. పరిశోధనలను ప్రోత్సహించడానికి ప్రభుత్వాలు లేదా ఆయా సంస్థలు,యూనివర్సిటీలు పరిశోధకులకు ఏపీసీ చార్జీల సహకారం అందించాల్సిన అవసరం ఉన్నది.

-నకిలీ జర్నల్స్ పై యూజీసీ చర్యలు తీసుకోవాలి.

రీసెర్చ్ జర్నల్స్ స్కోపస్‌లో లేకున్న యూజీసీ కేర్ లిస్టులో లేకున్నప్పటికీ ఆ లిస్టులో తమ జర్నల్స్ ఉన్నాయని ఆ జర్నల్స్ వెబ్ సైట్‌లో పెట్టుకుని పరిశోధకులను మోసం చేస్తున్నాయి. అందువల్ల ఇలాంటి జర్నల్స్ పై యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యుజిసి) నిరంతరం నిఘా పెట్టి వాటిపై సరైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉన్నది.

ప్రామాణికత ఉన్న జర్నల్స్ పై అవగాహన కల్పించాలి.

స్కోపస్, లేదా యూజీసీ- కేర్ లేదా వెబ్ ఆఫ్ సైన్స్ లేదా పీర్ రివ్యూ లాంటి మొదలైన రీసర్చ్ జర్నల్స్‌లో మాత్రమే పరిశోధకులు ప్రచురించుకోవాలని వాటికే గుర్తింపు ఉంటుందని, వాటికే అధ్యాపక నియామకాలలో, ప్రమోషన్‌లో మార్కులు ఉంటాయని, అధ్యాపకులకు రీసెర్చ్ స్కాలర్స్‌కు విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం యూనివర్సిటీలపైన ఉంది. అలాగే రీసర్చ్ సూపర్వైజర్స్‌గా ఉండే అధ్యాపకులపై కూడా ఉంది.

-వ్యాస రచయిత, కత్తెరసాల శ్రీనివాస్
-సీనియర్ రీసర్చ్ ఫెల్లో,
-డిపార్ట్ మెంట్ ఆఫ్ సోషియాలజీ అండ్ సోషల్ వర్క్
-ఉస్మానియా యూనివర్సిటీ
మొబైల్: 8121184095

పెట్టుబడిదారులకు అనుకూలంగా కేంద్ర బడ్జెట్

- బడ్జెట్ ను సవరించి పేదల కోసం చర్యలు తీసుకోవాలి
- వ్యకాస జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో



నవతెలంగాణ-చేర్యాల

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పెట్టుబడి దారులు, ఉన్నత వర్గాలకు అనుకూలంగా ఉందని పేద, మధ్యతరగతి ప్రజలకు, కార్మిక, రైతు, వ్యవసాయ కూలీలకు, చిరు వ్యాపారులకు పూర్తిగా విరుద్ధంగా ఉందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో విమర్శించారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను వెంటనే సవరించి పేద, మధ్యతరగతి వర్గాల ప్రజల వృద్ధి కోసం పెంచే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాల వల్ల పేద మధ్యతరగతి ప్రజలకు, కార్మికులకు, రైతులకు, వ్యవసాయ కూలీల మనుగడకు ఆటంకంగా మారిందని, మొత్తం సేవారంగం దేశంలో కుదేలైపోయిందన్నారు. విద్యా, వైద్యం, ఉపాధి కరువై కార్మికులకు కనీస వేతనాలు అందక అల్లాడిపోతున్నారని, దేశ సంపదనంతా కార్పొరేట్ బడా పెట్టుబడిదారులకు దోచిపెడుతూ బడ్జెట్లో కూడా వారికే పెద్దపీట వేయడం సరైనది కాదన్నారు. రోజు రోజుకు నిత్యవసర వస్తువుల ధరలను పెంచుతూ పేదలను మరింత పేదలుగా కృంగిపోయే విధంగా, ధనికులకు, పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చే విధంగా ఈ కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ఈ విధానాన్ని వెంటనే నిలిపివేసి బడ్జెట్ ఫలాలు శ్రామిక వర్గాలకు మేలు చేసే విదంగా ఉండేలా సవరణలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొర్రె శ్రీనివాస్, తరిగొప్పుల సిద్ధులు పాల్గొన్నారు.

టీపీసీసీని కలిసిన పలువురు



నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ని హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిసి, సన్మానించినట్లు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నేత పూజల గోపికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా గోపికృష్ణ మాట్లాడుతూ సిద్దిపేటలో కష్టపడి పనిచేసి వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచే విధంగా కృషి చేయాలని ఆయన సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షుడు వాహబ్, జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పవన్, మండల అధ్యక్షుడు కరుణాకర్, జిల్లా యస్‌యస్‌యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రసోత్, అజ్మత్, సాయి ప్రతాప్, బబ్బు, అరవింద్, నరేష్, అసిఫ్, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-నంగునూరు

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను కాంగ్రెస్ నాయకులు కలిసారు.హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నేత పూజల గోపికృష్ణ, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్, సిద్దిపేట యూత్ కాంగ్రెస్ కమిటి సభ్యులు కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ పార్టీలో కష్ట పడ్డ ప్రతి కార్యకర్తలు గుర్తింపు ఉంటుంది అని ఎవరూ అధైర్యపడరాదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను గడప గడప కు తీసుకెళ్లి వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షుడు వాహబ్, మండల అధ్యక్షుడు కరుణాకర్, జిల్లా యస్‌యస్‌యూఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రసోత్ అజ్మత్, పయ్యావుల సందీప్, సాదుల సాయి ప్రతాప్, బబ్బు అరవింద్, నరేశ్, అసిఫ్ తదితరులు పాల్గొన్నారు

చెప్పుల దండ వేసి అవమానించడం అప్రజాస్వామికం

- జేఏసీగా ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం
- జేఏసి చైర్మెన్ వకుళాభరణం నర్సయ్య పంతులు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలం తాడూరు, చిట్యాల, దానంపల్లి గ్రామాల్లో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని కాంగ్రెస్ కార్యకర్తలు అవమానకరంగా వ్యవహరించి ఆయన చిత్రపటానికి చెప్పుల దండ వేయడం అప్రజాస్వామికమని ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ చైర్మెన్ వకుళా భరణం నర్సయ్య పంతులు అన్నారు. మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద ఆదివారం అఖిలపక్ష పార్టీల నాయకులతో కలిసి విలేకరులతో ఆయన మాట్లాడుతూ..ప్రజాస్వామ్యంలో ఉన్న మనం ఈ విధంగా వ్యవహరించడం సరైనది కాదని, చేర్యాల ప్రాంతంలో అప్రజాస్వామికమైన కవ్వింపు చర్యలకు జనగామ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి తన కార్యకర్తలతో ఈ విధంగా చేయించడం సరైనది కాదన్నారు. దీన్ని వెంటనే వెనక్కి తీసుకొని దీనికి పూర్తి బాధ్యత కొమ్మూరి ప్రతాపరెడ్డి వహించి తన కార్యకర్తలు చేసిన ఈ ఘటనకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా ఉన్న చేర్యాల ప్రాంతాల్లో అప్రజాస్వామిక చర్యలను ప్రోత్సహించే తప్పుడు బుద్ధిని మార్చుకోవాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరిగితే కొమ్మూరి ప్రతాపరెడ్డి బాధ్యత వహించాలని, ఈ చర్యకు పాల్పడిన కాంగ్రెస్ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ(ఎం),టీడీపీ, టి ఎమ్మార్పీఎస్ నాయకులు పుర్మ వెంకట్ రెడ్డి, బూరుగు సురేష్ గౌడ్, కొంగరి వెంకట మావో, మిట్టపల్లి నారాయణరెడ్డి, భూమిగారి రాజేందర్, మేడిశెట్టి శ్రీధర్, కూరపాటి మధు, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలకు కూలీ బీమా ప్రవేశపెట్టాలి

- డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి
- డీబీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు

నవతెలంగాణ-గజ్వేల్

ఉపాధి హామీ కూలీలకు భూమి కలిగిన వ్యవసాయ కూలీలకు ఇచ్చే రైతు భీమాలాగా ఉపాధి కూలీకి వెళ్ళేవారికి కూలీ బీమా ప్రవేశపెట్టాలని ఆదివారం గజ్వేల్ మండల్ కొల్గూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీల దినోత్సవం సందర్భంగా ఉపాధి హామీ కూలీల దినోత్సవ వారోత్సవాలను ప్రారంభించిన సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణులు డిమాండ్ చేశారు. 2024-25 బడ్జెట్ లో కేటాయించిన మాదిరిగానే 2025-26 బడ్జెట్ లో రూ.86 కోట్లు మించిపెంచక పోవటం, 100 రోజుల పనిదినాలకు గాను కేవలం 41 రొజులు మాత్రమే కల్పిస్తూ చట్టాన్ని ఉల్లంఘిస్తున్నరన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 53.07 లక్షల జాబ్ కార్డులుంటే 1.10 కోట్ల ఉపాధి కూలీలకు కేంద్రం రూ.9800 కోట్లు అవసరముంటే కేవలం 4,416 కోట్లు మాత్రమే కేటాయించి కూలీలను ఉపాధి హమీ పనుల నుంచి దూరం చేస్తున్నరన్నారు. ఉపాధి హామీ కర్డులను తొలగించకుండా ఉపాధి హామీని హక్కుగా అమలు చేసి కూలీ పనిదినాలను 100 నుండి 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ డివిజన్ కార్యదర్శి మాసన్ పల్లి మైసయ్యమండల సహయ కార్యదర్శి జితేందర్, ఉపాధి హమీ కూలీలు పాల్గొన్నారు.



ఎమ్మార్పీఎస్ మండల, గ్రామ కమిటీల ఎన్నిక





నవతెలంగాణ-తొగుట

ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక చేశామని ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా కార్య దర్శి, మండల ఇంచార్జ్ కొలిమి మల్లేశం మాదిగ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఎన్నిక నిర్వహించి, అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం రాష్ట్రంలోని మండలాల నూతన మండల కమిటీల నియామకం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా పెర్క పరశురామ్ మాదిగ, ఎం ఎస్పీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు జేరిపోతుల లక్ష్మణ్ మాదిగ, సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు పాల్గొన్నారని తెలిపారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షునిగా బెజగం రాజు మాదిగ, అధికార ప్రతి నిధిగా కాసర్ల నవీన్, ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల వంశీ, ఉపాధ్యక్షులుగా శాతాని కనకయ్య, ముత్యంపేట డేవిడ్ రాజు, కార్యదర్శిగా బెజగాం కనకరాజు, మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక య్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ సీనియర్ నాయకులు రాంపురం రమేష్, కాసర్ల నరసింహులు, దాకాని యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ములుగు

ములుగు మండల పరిధిలోని కొక్కొండ గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీని మండల అధ్యక్షులు ఆదాస్ మహేష్, మండల కార్యదర్శి వినోద్ ఆధ్వర్యంలో నూతన కమిటీని శనివారం రాత్రి ఎన్నుకోన్నారు. అధ్యక్షులు సన్నె రవి,ఉపాధ్యక్షులు సనే సాధులు,ప్రధాన కార్యదర్శి సమ్మె గణేష్, కార్యదర్శి డాప్పు సాధువులు, సనే పోచయ్యలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, మాదిగ కుల పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

గోల్డ్ మెడల్ సాధించిన రాయపోల్ విద్యార్థిని

- కష్టపడి చదివితే దక్కిన ఫలితం

నవతెలంగాణ-రాయపోల్

రాయపోల్ విద్యార్థిని బీటెక్ ఫుడ్ టెక్నాలజీలో గ్రాడ్యుయేట్ పట్టతో పాటు "గోల్డ్ మెడల్" బంగారు పతకం సాధించి ప్రశంస పత్రాన్ని అందుకుంది. చెన్నైలోని మధురై కళాశాలింగం యూనివర్సిటీ 37వ స్నాతకోత్సవం సందర్భంగా కళాశాలింగం యూనివర్సిటీలో శనివారం ఏర్పాటు చేసిన అవార్డు కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌ల గోల్డ్ మెడల్‌తో పాటు ప్రశంసా పత్రం అందించి బీటెక్ ఫుడ్ టెక్నాలజీలో ర్యాంకు సాధించిన రాయపోల్ మండల కేంద్రానికి చెందిన గల్వ మానసను అభినందించారు. కాగా మానస పేదరికంలో పుట్టి చిన్నప్పటినుంచి చదువు పై మక్కువతో ఎంతో దృష్టి పెట్టి ఏదో ఒక రంగంలో రాణించాలని పట్టుదలతో చదువుకుంది. చెన్నైలోని మధురై కళాశాలింగం యూనివర్సిటీలో బీటెక్ ఫుడ్ టెక్నాలజీ చదవడానికి ఎంట్రన్స్ పరీక్ష రాసి సీటు రావడంతో ఆ కళాశాలలో చేరింది. నాలుగు సంవత్సరాల కోర్సు పూర్తిచేసి ప్రథమ ర్యాంకును సాధించింది. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని అనుకున్న లక్ష్యాన్ని గల్వ మానస నెరవేర్చడం పట్ల వారి తల్లిదండ్రులు గల్వ రేఖ - మహేందర్ రెడ్డి ఎంతో గర్వంగా సంతోషం వ్యక్తం చేశారు. అలాగే గ్రామస్తులు, మండలం లోని నాయకులు మానసను ప్రత్యేకంగా అభినందించారు.



దేదీప్యమానమైన క్షేత్రం..నృసింహాలయం

- ఆలయ సందర్శనలో జిల్లా న్యాయమూర్తి సాయి రమాదేవి
- కుటుంబ సమేతంగా ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-బెజ్జంకి


దేదీప్యమానమైన క్షేత్రం నృసింహాలయమని, మరో యాదాద్రి పుణ్య క్షేత్రంగా అభివృద్ధి సాధించాలని జిల్లా న్యాయమూర్తి సాయి రమాదేవి కొనియాడారు. ఆదివారం మండల కేంద్రంలోని లక్ష్మి నరసింహా స్వామి ఆలయాన్ని జిల్లా న్యాయమూర్తి సాయి రమాదేవి శ్రీనివాస్ రావు దంపతులు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనం గావించారు. అనంతరం ఆలయ అర్చకులు పూలమాలతో సత్కరించారు. ఆలయ అభివృద్ధి చైర్మెన్ జెల్లా ప్రభాకర్, సభ్యులు శాలువ కప్పి సన్మానించారు. కాంగ్రెస్ నాయకులు కర్రావుల శంకర్, లింగాల శ్రీనివాస్, ఇస్కిల్ల ఐలయ్య, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ కాలమాని బాగుంది

న్యాయస్థానాలకు నవతెలంగాణ దినపత్రిక రుపోందించి అందించిన కాలమాని బాగుందని జిల్లా న్యాయమూర్తి సాయి రమాదేవి అభిప్రాయం వ్యక్తం చేశారు. పత్రికలు ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వం ప్రజాసమస్యలు పరిష్కరించేల కృషి చేయాలని సూచించారు.



ప్రేమ విఫలమై యువకుడి ఆత్మహత్య



నవతెలంగాణ-కొండపాక

ప్రేమించిన వ్యక్తి దక్కడం లేదని మనస్థాపానికి గురైన యువకుడు చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కొండపాకలో ఆదివారం చోటుచేసుకుంది. కుకునూరు పల్లి ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం కొండపాక గ్రామానికి చెందిన మర్కంటి ప్రశాంత్ (29) అనే యువకుడు బీఈడీ వరకు చదువుకున్నాడు. పోటీ పరీక్షలకు చదువుకుంటూ వ్యవసాయ పనులు చేసుకుంటూ తల్లిదండ్రులతో ఇంటి వద్దనే ఉంటున్నాడు. ప్రశాంత్ శనివారం రాత్రి బయటకు వెళ్తాను చెప్పి వెళ్తుండగా ఎక్కడికని తండ్రి ఎల్లయ్య ప్రశ్నించడంతో బయటకు వెళ్లి వస్తా చెప్పి వెళ్లాడు. ఆదివారం ఉదయం ప్రశాంత తండ్రి ఎల్లయ్య వారి వ్యవసాయ పొలం వద్దకు పాలు పితకడానికి వెళ్లి చూసేసరికి చింత చెట్టుకు వేలాడుతూ కనబడ్డాడు. అప్పటికే అతను చనిపోయి ఉన్నాడు. ఈ విషయాన్ని తండ్రి కుటుంబ సభ్యులకు గ్రామస్తులకు సమాచారం ఇచ్చి వారంతా వచ్చిన తర్వాత ప్రశాంత వద్ద ఉన్న సెల్ ఫోన్ ను పరిశీలించారు. అందులో ప్రశాంత్ ఎవరో అమ్మాయిని ప్రేమించినట్టుగా ఉందని తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నాడు. ప్రేమించిన అమ్మాయి దక్కలేదని మనస్థాపానికి గురై జీవితంపై విరక్తి చెంది క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడినట్లుగా భావిస్తున్నట్లు తండ్రి ఎల్లయ్య ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఇంకేమైనా కారణం ఉంటే పూర్తి విచారణ చేసి తమకు న్యాయం చేయాలని కోరాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం | 03 ఫిబ్రవరి 2025 | www.navatelangana.com

విద్యారంగ సమస్యలపై పోరాటాలు నిర్వహించాలి

-ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆముదాల రంజిత్ రెడ్డి

నవతెలంగాణ-కొమురవెల్లి



విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఆముదాల రంజిత్ రెడ్డి అన్నారు. ఆదివారం కొమురవెల్లి మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ మండల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎస్సీ హాస్టల్, మోడల్ స్కూల్, ఏర్పాటుచేసి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల చేత ఎన్నికైన ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని పట్టించుకోకపోవడంతో, ప్రయివేట్ విద్యాసంస్థలు పెరిగిపోయి ఫీజుల కొరకు విద్యార్థుల తల్లిదండ్రులను పీల్చి పిప్పి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే విద్యారంగ సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్ కార్యాచరణ రూపొందించి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు, మైసంపల్లి రాహుల్, తాడూరి భరత్ కుమార్, భరత్ ,వినోద్ కార్తీక్, మల్లికార్జున్, హారిక పాల్గొన్నారు

గోవర్ధనగిరి బాధితురాలికి అందని వైద్యం

నవతెలంగాణ-అక్కన్నపేట



మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో ఉపాధి హామీ పనుల్లో తీవ్రంగా గాయపడిన స్వరూపాకు సరైన వైద్యం అందడం లేదని గ్రామస్తులు పీసర రాములు అన్నారు. ఆదివారం ఎంజీఎం హాస్పిటల్‌లో ఆమె ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల్లో ఇప్పటికే ఇద్దరు మరణించారని, ప్రాణాలతో బయటపడిన ఇంద్రాల స్వరూపాకు సరైన వైద్యం అందించడంలో ప్రభుత్వం విఫలమవుతుందన్నారు. ఆమెకు స్పెషల్‌గా ట్రీట్మెంట్ ఇవ్వాల్సిన వైద్యులు కనీసం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. స్థానిక మంత్రి చెప్పినా కానీ వైద్యులు ఆ మాటలను విస్మరించి వైద్యం అందించడంలో విఫలమవుతున్నారని తెలియజేశారు. ఇప్పటికైనా బాధితురాలికి ప్రత్యేకంగా వైద్యం అందించి త్వరగా కోలుకునేలా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయనతోపాటు గ్రామస్తులు, పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ మండల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కొమురవెల్లి





భారత విద్యార్థి ఫెడరేషన్ నూతన మండల కమిటీ ఎన్నిక మండల కేంద్రంలో ఆదివారం జరిగింది. మండల అధ్యక్ష కార్యదర్శులుగా తాడూరి విక్రం, కర్రోల లెనిన్ రాజ్ ఎన్నికయ్యారు. నీ నూతన కమిటీని ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఆముదాల రంజిత్ రెడ్డి ఎస్ఎఫ్ఐ మండల మహాసభలో ప్రకటించారు. విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ నాయకులు భవిష్యత్తు పోరాటాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రాహుల్, తాడూరి భరత్ కుమార్, భరత్ ,వినోద్, కార్తీక్, మల్లికార్జున్ ,హారిక తదితరులు పాల్గొన్నారు

బదిలీపై వెళ్లిన ఏఎస్ఐకు ఘన సన్మానం

నవతెలంగాణ-దౌల్తాబాద్



దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ అంతన్న గారి సాయిలు మెదక్ జిల్లాకు బదిలీ అయిన సందర్భంగా ఘనంగా సన్మానించి వీడ్కోలు పలకడం జరిగిందని దౌల్తాబాద్ ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్ అన్నారు. ఆదివారం స్టేషన్‌లో సాయిలుకు సిబ్బందితో కలిసి శాలువతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఎస్ఐ సాయిలు గత మూడు ఏండ్ల నుంచి ఈ పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నడని, సాయిలు క్రమశిక్షణకు అంకితభావానికి మారుపేరుగా పనిచేస్తూ ఎక్కడ పనిచేసిన అందరితో కలిసిమెలిసి ఆప్యాయతగా ఉండేవారన్నారు. బదిలీ వెళ్ళిన పోలీస్ స్టేషన్‌లో కూడా సక్రమంగా విధులు నిర్వహించుకుంటూ మంచి పేరు సంపాదించుకోవాలని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ హెడ్ కానిస్టేబుల్ విక్రం రెడ్డి, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తొగుట మండలానికి నిధులు మంజూరు

-మంత్రికి ధన్యవాదాలు

నవతెలంగాణ-తొగుట



మండలానికి 1.10 లక్షల నిధులు మంజూరు చేసిన మంత్రి దనసరి సీతక్క, కొండ సురేఖ, కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డిలకు మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి ధన్యవాదలని తెలిపారు. ఆదివారం ప్రెస్ నోట్ ద్వారా తెలిపిన సమాచారం ప్రకారం మండలంలోని పలు గ్రామాలకు సీసీ రోడ్లకు, డ్రైనేస్ లకు బండారు పల్లి గ్రామానికి రూ.10 లక్షలు, పెద్ద మసాన్ పల్లి రూ.10 లక్షలు, ఎల్లారెడ్డిపేట రూ.10 లక్షలు, కాన్గల్ రూ. 10 లక్షలు, తొగుట రూ.10 లక్షలు, ఘనపూర్ రూ.20 లక్షలు, వెంకట్రావు పేట రూ.20 లక్షలు, తుక్కాపూర్ రూ. 20 లక్షలు మొత్తం మండలానికి రూ. 1.10 లక్షల నిధులు మంజూరు చేశారని తెలిపారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న తాజా మాజీ సర్పంచ్

నవతెలంగాణ-తొగుట



మండలంలోని చందాపూర్ గ్రామానికి చెందిన నరిశెట్టి రమేష్ యాదవ్ పెండ్లి ఆదివారం తూప్రాన్‌లోని జెపీఆర్ ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ వివా హానికి తాజా మాజీ సర్పంచ్ బొడ్డు నరసింహులు హాజరై వధూవ రులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో జర్నలిస్టు మహమ్మద్ షఫీ, ఆత్మకూరు శ్రీనివాస్, మహమ్మద్ షాదుల్లా, ఇస్మాయిల్, రాజు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

సింగాపురంలో ధ్వజస్తంభ పునఃప్రతిష్ట

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్



సింగాపురంలోని శ్రీ పద్మ గోదా సమేత వెంకటేశ్వర స్వామి నవగ్రహ ఆలయంలో ధ్వజస్తంభ పునఃప్రతిష్ట కార్యక్రమం ఆదివారం రెండో రోజు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్, వి లక్ష్మీకాంతరావు దంపతులు, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ దంపతులు నిర్వహించారు. ధ్వజస్తంభ ప్రతిష్ట పూజా కార్యక్రమాల్లో భాగంగా ఆలయ కమిటీ చైర్మెన్, ఆలయ కమిటీ సభ్యులు వొడితల కిషన్ రావు దంపతులు, వొడితల ఇంద్రనీల్, గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

మోడీ, రేవంత్ రెడ్డి మధ్య చీకటి ఒప్పందం

-ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



బడేబాయి నరేంద్ర మోడీ, చోటే భాయ్ రేవంత్ రెడ్డి ఇద్దరు కలిసి చీకటి ఒప్పందం చేసుకున్నారని, తెలంగాణ రాష్ట్రాన్ని ద్రోహం, మోసం చేశారని ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఆ చీకటి ఒప్పందాన్ని బయటపెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం నుండి 8 మంది బిజెపి ఎంపీలు, 8 కాంగ్రెస్ ఎంపీలు ఒకటి ఎంఐఎం పార్టీ ఎంపీలు ఉన్న తెలంగాణ రాష్ట్రానికి గుండు సున్నా బడ్జెట్ కేటాయించకపోవడం కాంగ్రెస్ బీజేపీ, ఎంఐఎం పార్టీల కుమ్మక్కు రాజకీయాలకు, మూడు పార్టీల అసమర్ధ నాయకత్వానికి నిదర్శనం అన్నారు. కనీసం తెలంగాణ రాష్ట్రానికి రావలసిన నిధులను రాబట్టడంలో, తెలంగాణ రాష్ట్ర అసమర్ధ బీజేపీ ఎంపీలు, కాంగ్రెస్ ఎంఐఎం ఎంపీలు విఫలమయ్యారని తెలిపారు

గంగాడి మోహన్ రెడ్డికి హార్దిక శుభాకాంక్షలు

నవతెలంగాణ-తొగుట



రెండోసారి జిల్లా అధ్యక్షునిగా నియా మకమైన గంగాడి మోహన్ రెడ్డికి బీజేపీ జిల్లా ప్రధాన కార్య దర్శి బూరెడ్డి గారి విభీషన్ రెడ్డి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన ద్వారా తెలిపిన సమాచారం ప్రకారం ఏబి విపి పూర్తి సమయ కార్యకర్తగా, బీజేవైఎం నాయకునిగా, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పార్టీకి అంకిత భావంతో పని చేశారని కొనియాడారు. మొదటి సారి జిల్లా అధ్యక్షునిగా ఎన్నికయిన అనంతరం ఎంపీ ఎన్నికలలో, పార్టీ సంస్థాగతంగా అంకిత భావంతో పని చేసి రెండోసారి ఎన్నిక అయినందున ఆర్థిక శుభాకాంక్షలు తెలిపామన్నారు.

మోహన్ రెడ్డిని రెండోసారి నియమించడం పట్ల హర్షం

నవతెలంగాణ-నంగునూరు

బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డిని రెండోసారి నియమించడం పట్ల బీజేపీ నంగునూరు మండల అధ్యక్షుడు చౌడుచెర్ల వెంకట్రామిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని నంగునూరు లో బీజేపీ కార్యకర్తలతో స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకొన్నారు. రానున్న స్థానిక ఎన్నికల సమరంలో జిల్లా అధ్యక్షుని నాయకత్వంలో నంగునూరు మండలంలో బీజేపీ అధిక స్థానాలు గెలిచే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో వి.రజినీకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి,పప్పు సురేందర్ రెడ్డి,యాదమల్లు , నరేశ్ , సతీశ్, సందీప్, లవకుమార్, జె. రజినీకర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు

పత్తితో పడిపోయిన ప్రయివేట్ వ్యాపారం

- సీసీఐ వైపు రైతులు



నవతెలంగాణ-గజ్వేల్

అంతర్జాతీయ స్థాయి మార్కెట్లో తెల్ల బంగారంకు డిమాండ్ లేకపోవడం వల్ల సీసీఐలోని మద్ద ధర, ప్రయివేట్ మార్కెట్ పూర్తిగా కుదేలైంది. దీంతో తెల్ల బంగారం తెల్లబోయిందని రైతులు మొత్తుకుంటున్నారు. ఎగుమతులు పడిపోయి అమాంతం దిగజారి ప్రయివేట్ మార్కెట్ పతనమైందని రైతులు వాపోతున్నారు. అయితే సీసీఐలోనే మద్దతు ధర దక్కింది. ప్రైవేటు క్వింటలు, రూ.వెయ్యి నుంచి రూ.1500 వ్యాపారాలు తగ్గించారు. గత సంవత్సరం 2024లో చివరి నాటికి సీసీఐ ద్వారా 7.46 లక్షల క్వింటాళ్ల పత్తిని, ప్రయివేట్ వ్యాపారులు 2.49 లక్షల క్వింటాల ను కొనుగోలు చేశారు. మొత్తం 9.95 లక్షల క్వింటల పత్తిని కొనుగో లు చేశారు. ప్రయివేట్ మార్కెట్ పతనం పడిపోవడంతో ఇతర జిల్లాల నుంచి తెల్ల బంగారం పత్తి భారీగా తరలివచ్చింది. వచ్చిన పత్తి సీసీఐ కేంద్రాలకే రావడంతో కొనుగోలు భారీగా జరిగింది. ఇప్పటికే కొనుగోలు ముగిసిపోయింది. సీసీఐ కేంద్రాల్లో పింజి పెద్దగా ఉన్న పత్తికి గరిష్ఠంగా రూ.7.521, ఇస్తుండగా కనిష్ఠంగా ధర రూ7.124 మద్దతు ధర చెల్లించారు. దీంతో ప్రయివేట్‌లు మాత్రం రూ.6 వేల నుంచి రూ.6.500 వరకు మాత్రమే ధర పలికింది. దీంతో రైతులు సీసీఐ వైపే ముగ్గు చూపి విక్రయించుకున్నారు. జిల్లాలో చాలా చోట్ల ఇంకా పత్తిని చివరి దశలో రైతులు ఏరుతున్నారు. మరికొంద రైతులు ఇంటిలోనే పెద్ద ఎత్తున పత్తిని నిలువ చేశారు. వీటి విలువ లక్షల పైగా ఉంటుందని రైతులు పేర్కొంటున్నారు. 2022-2023 ఏడాదిలో పత్తి ధరలు పరిశీలించినట్లయితే రూ.6080-6380 వరకు పలుకగా అప్పుడు సీజన్ ప్రారంభంలోనే రూ.10 వేల వరకు వచ్చింది. ఆ సీజన్లో రూ 7.700 వేలకు పైగానే పత్తి విక్రయాలు జరిగాయి. అప్పట్లో రైతులందరూ ప్రయివేటు వైపు మొగ్గుచూపి పత్తిని విక్రయించుకున్నారు. దీంతో రైతుకు లాభాలు వచ్చాయి. ఆ ఏడాదిలో సీసీఐ బోని కూడా కాలేకపోయబోని కూడా కాలేకపోయింది. 2024 పరిస్థితి సీసీఐ వైపే రైతులు ఆసక్తి చూపారు. దీంతో ప్రయివేట్ వ్యాపారులకు తమ వ్యాపారాలు పడిపోయినట్లు లబోదిబో అంటున్నారు.

హరీశ్ రావు చేతగాని తనం వల్ల రైతులకు శాపం

-టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి

నవతెలంగాణ-నంగునూరు



మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు చేతగాని తనం వల్ల రైతులకు శాపంగా మారిందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి ఆరోపించారు. ఆదివారం నంగునూరు మండలం ఖానాపూర్ గ్రామంలో గల మొండి కుంటలోకి సాగునీళ్ళు ఏ విదంగా వెళ్లాలో ఆ కాలువను పరిశీలించారు. నంగునూరు మండలం లోని వివిధ గ్రామాల్లో సాగునీళ్ల మీద శ్రద్ధ ఉట్టి ప్రచార అర్భాటలు చేశారే తప్ప అభివృద్ధి జరుగలేదన్నాడనికి సాగు నీళ్ల అసంపూర్తి పనులే సాక్ష్యంని పేర్కొన్నారు. వేలకోట్లు రూపాయలు దోచుకోడానికే సాగునీళ్ల ప్రాజెక్టు ల పేరుమీద అప్పులు చేశారే తప్ప అభివృద్ధికోసం కాదన్నారు. సాగునీళ్ళు వెళ్లేందుకు కాలువలు తవ్వలేక పోవడంతో రైతులకు పూర్తిగా అన్యాయం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలలో రంగనాయక సాగర్ ద్వారా సాగునీళ్ళు నంగునూరు మండలంలో చెరువులు నింపేందుకు ఏ ఒక్క కాలువ పూర్తిగా తొవ్వలేదని ఆరోపించారు. అభివృద్ధిలో దేశంలోనే సిద్దిపేట నియోజకవర్గాన్ని మొదటి వరుసలో చెప్పుకొన్న హరీశ్ రావు సాగు నీళ్ళ కాలువలు పూర్తిగా చేయించడంలో విఫలం అయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చెలికాని యాదగిరి, జంగిటి శ్రీనివాస్, ఘనపూర్ రమేశ్,గొట్టం రంగారెడ్డి, అనుముల జైపాల్ రెడ్డి, మోత్కూరి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కేంద్ర మంత్రులు, ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలి

- మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మెన్ భాస్కర్

నవతెలంగాణ-గజ్వేల్



తెలంగాణ నుంచి కేంద్ర మంత్రివర్గంలో పనిచేస్తున్న మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, మిగతా ఎంపీలు బీజేపీకి వెంటనే రాజీనామా చేయాలని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్ డిమాండ్ చేశారు. ఆదివారం విలేకరులతో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వారి నమ్మి ఎనిమిది స్థానాలను బీజేపీ అభ్యర్థులను ప్రజలు గెలిపిస్తే ఏం చేశారని వారు ప్రశ్నించారు. తెలంగాణలో ఉన్న బిజెపి ఎంపీలు ఎమ్మెల్యేలు వెంటనే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆర్థిక బడ్జెట్ రాజకీయ బడ్జెట్ గా పరిగణిస్తున్నామన్నారు.ఎన్నికలు ఎక్కడ జరిగితే ఆ రాష్ట్రానికి పెద్ద పీట వేస్తూ కాంగ్రెస్ పరిపాలిస్తున్న రాష్ట్రాల్లో బీజేపీ సర్కార్ బడ్జెట్ను మొండి చేయి చూపిస్తూ ప్రవేశపెడుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర విభజన చట్టాన్ని అమలు చేయకుండా ప్రాజెక్టులకు జాతీయ హోదా కల్పించడం లేదని, రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు ఆరుగురు పార్లమెంటు సభ్యులు ఉన్నా కూడా రాష్ట్రంలోని ఐటిఐఆర్ సంస్థకు ప్రాధాన్యత కల్పించకపోవడం బాధాకరమని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో తదితరలున్నారు.

మల్లన్న ఆలయంలో భక్తుల సందడి

- 3వ వారం భారీగా తరలి వచ్చిన భక్తులు
- మల్లన్న నామస్మరణతో మారుమోగిన ఆలయం

నవతెలంగాణ-కొమురవెల్లి



కొమురవెల్లి కోరమీసాల మల్లన్న నీకు కోటోక్క దండాలు అంటూ భక్తులు మల్లన్నను దర్శించుకొని తరించారు. ఆదివారం కొమురవెల్లి మల్లన్న ఆలయంలో మూడవవారం భక్తులు భారీగా తరలివచ్చారు. మల్లన్న నామస్మరణతో ఆలయ ప్రాంగాణాలు మారుమోగాయి. సంక్రాతి తర్వాత వచ్చే సత్తేటి వారాల్లో మూడో వారినికి కరీంనగర్, మెదక్, నిజామాబాద్ జిల్లాలనుండే కాకుండా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర , కర్ణాటక రాష్ట్రల నుంచి భక్తులు భారీగా తరలి రావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసి పోయింది శనివారం అర్ధరాత్రి నుంచి భారీగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఆలయ వసతి గృహాలు చాలకపోవడంతో ప్రయివేటు గదులను ఆశ్రయించారు. ఆదివారం వేకువజాము నుంచి భక్తులు స్వామి వారికి తలనీలలు సమర్పించి, స్నానమానరించి ఒక్కపొద్దులతో మట్టికుండలలో పసుపు బియ్యంతో నైవేద్యం సమర్పించారు. భోనాలను ఎత్తుకొని శివ సత్తులు శివమూగుతూ డప్పుచప్పుళ్ళతో ఆలయానికి చేరుకుని స్వామికి మొక్కులు అప్పగించారు. అనంతరం క్యూలైన్లో వెళ్లి మల్లన్నను దర్శించుకున్నారు. దర్మదర్శనానికి నాలుగు గంటల సమయం. రూ100ల శీఘ్ర దర్శనానికి 5 గంటల సమయం, రూ150 విశిష్ట దర్శనంలో నాలుగు గంటల సమయం .రూ. 500 వీవీఐపి దర్శనంలో 2 గంట సమయం పట్టింది. అనంతరం మల్లన్నగుట్ట (ఇంద్రకీలాద్రి గుట్ట)పై వెలసిన రేణుక ఎల్లమ్మకు శివసత్తులు భోనాలు చెల్లించారు. రేణుక ఎల్లమ్మకు భోనం సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ అడిషనల్ ఎస్పీ మల్లారెడ్డి ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండ ఆలయ ధర్మకర్తలు, ఈవో రామాంజనేయులు, ఆలయ ప్రధానార్చకులు మహదేవునిమల్లికార్జున్‌లు పర్యవేక్షించిచారు.

'వేల గొంతులు లక్ష డప్పుల' ను విజయవంతం చేయాలి

- మండల మాదిగ జేపీసీ ప్రధాన కార్యదర్శి కర్రోళ్ల నర్సింలు మాదిగ

నవతెలంగాణ-మర్కుక్



ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హైదరాబాదులో ఫిబ్రవరి 7న జరగబోయే వేల గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికి మాదిగలు, మాదిగ ఉపకూలల సన్నద్ధం కావాలని మర్కుక్ మండల మాదిగ జేపీసీ ప్రధాన కార్యదర్శి కర్రోళ్ల నర్సింలు మాదిగ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన మర్కుక్ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేల గొంతులు లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మర్కుక్ గ్రామ కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఇసకంటి కిష్టయ్య , అధ్యక్షులుగా ఇసకంటి దేవయ్య, ప్రధాన కార్యదర్శి గర్జకుంట శ్రీకాంత్ ,అధికార ప్రతినిధిగా కర్రోళ్ల శ్రీకాంత్ , కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు మహేష్, మండల ప్రధాన కార్యదర్శి శరత్ బాబు, మండల ఉపాధ్యక్షులు ప్రసాద్ , కార్యవర్గ సభ్యులు, తదితరులున్నారు

వరంగల్ సభకు తరలిన బీసీ నాయకులు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



వరంగల్‌లో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నాయకత్వంలో నిర్వహిస్తున్న బీసీ రాజకీయ యుద్ధ బేరి సభకు ఆదివారం బీసీ సంఘం నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీల కుల గణన లెక్కల ఆధారంగా రాష్ట్రంలో దేశంలో 50శాతం రిజర్వేషన్‌లు చట్టసభల్లో బీసీలకు కల్పించాలన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం రాజ్యాంగ సవరణ ద్వారా 50శాతం రిజర్వేషన్లు చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటుచేసి, రూ.30 లక్షల కోట్ల బడ్జెట్ బీసీలకు కేటాయించాలని అన్నారు. ఎస్సీ ఎస్టీలవలే బీసీ సబ్ ప్లాన్ చట్టం చేయాలని, బీసీలకు సంబంధించి క్రిమిలేయర్ పరిమితి రూ.15 లక్షలకు పెంచాలన్నారు. మన హక్కులు సాధించుకుందా మని మన నాయకులు కొట్లాడుతున్నారని, కలిసికట్టుగా బీసీ హక్కులు సాధించుకునే దిశగా ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్,, బిసి నాయకులు కోయడ కొమరయ్య, తదితరులు పాల్గొన్నారు

సమాజ సేవలో లయన్స్ క్లబ్ మరింత ముందుకు వెళ్లాలి

- గోలి సేవలు అభినందనీయం

నవతెలంగాణ-గజ్వేల్





సమాజ సేవలో లయన్స్ క్లబ్ మరింత ముందుకు వెళ్లాలని డిస్టిక్ 320కి గవర్నర్ నాగేష్, గంప రమేష్, మున్సిపల్ మాజీ చైర్మెన్ రాజమౌళి అన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మెన్ గోలి మమతా సంతోష్ అధ్యక్షతనలో లయన్స్ క్లబ్బు 320 డీ రీజియన్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ సిద్దిపేట, గజ్వేల్, చేగుంట పరిధిలోని మొత్తం 11 వివిధ రకాల లయన్స్ క్లబ్బు ప్రజలకు సేవలను అందిస్తున్నాయని గుర్తు చేశారు. ప్రజలకు మరింత చేరువగా వెళ్లాలని వారు పిలుపునిచ్చారు. గోలి మమత సంతోష్ సేవలను ప్రజలు మరువలేనివని అన్నారు. వ్యాపార రంగం, సమాజ సేవారంగంలో మంచి గుర్తింపు తెచ్చుకుంటున్నారని చెప్పారు. గజ్వేల్ ప్రాంతంలో లయన్స్ క్లబ్ కు మంచి గుర్తింపు తెచ్చింది సభ్యుల ఘనతను కొనియాడారు. అనంతరం డిస్టిక్ చైర్మెన్ బాబురావు ఆన్లైన్ ద్వారా మాట్లాడుతూ 11 లయన్స్ క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అదేవిధంగా సభ్యత్వం కూడా పెంచేందుకు దృష్టి పెట్టాలని ఆయన ఆన్లైన్ ద్వారా మాట్లాడి కమిటీ సూచించారు. గోలి మమత సంతోష్కు మంచి భవిష్యత్తు ఉందని సూచించారు. విద్యార్థుల ఆటలు పాటలు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్బు సభ్యులు జయరామారావు, విజయలక్ష్మి ఉప్పల మెట్టయ్య, శ్రీనివాస్ రెడ్డి, రామ్ పనింద్రావు, తదితరులు పాల్గొన్నారు. ఇంతకుముందు లయన్స్ క్లబ్ సభ్యులను ఘనంగా సన్మానించారు.

నాయిని సందీప్ కు ఘన సన్మానం

సామాజిక, హిందత్వానికి సంబంధించి చేస్తున్న సేవను (గత 10 ఏండ్లుగా గజ్వేల్ ప్రాంతంలో సామాజిక, సేవ కార్యక్రమాలు) గుర్తించిన, లయన్స్ క్లబ్ గజ్వేల్ వారు లయన్స్ క్లబ్ రీజియన్ సమావేశంలో నాయిని సందీప్ కుమార్ ను సన్మానించారు. అనంతరం నాయిని సందీప్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ గజ్వేల్ సభ్యులకు ముఖ్యంగా గోలి సంతోష్, స్టార్ హెల్త్ రాధాకృష్ణ, ఎల్లం రాజు కు కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.

దేశబోయిని నర్సింహులుకు లయన్స్ క్లబ్ బెస్ట్ సర్వీస్ అవార్డు అందజేత

గజ్వేల్ కు చెందిన దేశబోయిని నర్సింహులు గత ఇరువై సంవత్సరాలుగా యువజన సంఘాల నాయకుడుగా, సామాజిక కార్యకర్తగాపనిచేయడంతో ఘనంగా సన్మానం చేశారు. ప్రస్తుతం జిల్లా బాలల సంక్షేమ సమితి అభ్యులుగా సమాజం కోసం నిర్విరామంగా చేస్తున్న కృషిని గుర్తించి లయన్స్ క్లబ్స్ లయన్ ప్రముఖుల చేతుల మీదుగా బెస్ట్ సర్వీస్ అవార్డ్ అందజేశారు. ఈ సందర్భంగా దేశబోయిని నరసింహులు మాట్లాడుతూ నా సేవలను గుర్తించడం ద్వారా ఇంకా మరింత బాధ్యత పెరిగిందన్నారు.

ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశం

నవతెలంగాణ-సిద్దిపేట



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కోసం వివిధ అంశాలపై చర్చించడానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కౌన్సిలర్లు, పూర్వ విద్యార్థులతో సన్నాహక సమావేశం నిర్వహించినట్లు స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రద్ధానందం తెలిపారు. ఆదివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్‌లో ఆయన మాట్లాడుతూ రెగ్యులర్ కాలేజీలకు సమానంగా ఓపెన్ యూనివర్సిటీలో కూడా ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించాలనే ఉద్దేశంతో ఒక కొత్త వరవడికి నాంది పలికినట్లు తెలిపారు. సిద్దిపేట స్టడీ సెంటర్ లో పీజీ, డిగ్రీ పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు అందరిని ఒక చోటికి చేర్చే మహత్తర కార్యక్రమానికి అందరూ భాగస్వామ్యం కావాలని, ఈ మహత్తర కార్యక్ర మానికి ఏర్పాటుకు సంబందించిన 9704425028, 9581072143 నెంబర్ల ద్వారా విషయాలను తెలుసు కోవచ్చని పూర్వ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు, స్టడీ సెంటర్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటండి


- బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి


నవతెలంగాణ-గజ్వేల్



త్వరలోనే జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి సూచించారు. రెండవసారి జిల్లా అధ్యక్షులు ఎన్నికైన సందర్భంగా గజ్వేల్ మున్సిపాలిటీ, మండలం నాయకులు పలువురు కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ మండలంతో పాటు మున్సిపాలిటీలో బీజేపీ అభ్యర్థులు గెలుపుకు కృషి చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలని ప్రజలకు వివరించాలన్నారు. గజ్వేల్ నియోజకవర్గం ఉమ్మడి 8 మండలాలలో జెడ్పిటీసీ, ఎంపీపీ, 175 గ్రామ సర్పంచులను కైవాసం చేసుకున్నందుకు కార్యకర్తలు సైనికులుగా పని చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఏడాదికాలంగా అమలు చేయడం లేదన్నారు. విలేకరుల సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల మధు,మండల ఉపాధ్యక్షులు బారు అరవిందు, పట్టణ ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఛలో హైదరాబాద్ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ





నవతెలంగాణ-వర్గల్

మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ నెల 7న హైదరాబాద్‌లో జరగబోయే వేల గొంతులు లక్ష డప్పులు అనే సంస్కృతిక ప్రదర్శన కార్యక్రమానికి సంబందించిన పోస్టర్‌ను ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లా డుతూ.. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చేబర్తి యాదగిరి,పోచయ్య, స్వామి, నవీన్, నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

హైదరాబాద్‌లో ఈనెల 7న జరిగే "లక్ష డప్పులు వేల గొంతుకల" భారీ సాంస్కృతిక కార్యక్రమానికి మాదిగలు మాదిగ ఉప కులాల ప్రజలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు మాదిగ, ముంబాయి శ్రీను మాదిగ కోరారు. ఈ మేరకు శనివారం దుబ్బాక పట్టణ కేంద్రంలో వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు ఇస్తారిగల్ల ఎల్లం మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఇస్తారిగల్ల స్వామి,బెల్ల రమేష్,ఎంఎస్ పీ ఉపాధ్యక్షులు చెక్కపల్లి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-రాయపోల్



రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేయల ని లక్షల డప్పులు వేల గొంతులతో మన గొంతు వినిపించాలని ఎమార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుర నర్సింలు పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని ఎల్కల్, వడ్డేపల్లి, రామారం గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి, ఉషనగల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో లక్ష డప్పులు, వేల గుంతుకలు గోడపత్రిక ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేల గొంతులు, లక్ష డప్పుల మోతలతో ఈ నెల 7న హైదరాబాదులో జరిగే బారి బహిరంగ సభకు మండలంలోని మాదిగ జాతి మొత్తం తరలిరావా లన్నారు. అంతకుముందు వడ్డేపల్లి గ్రామంలో మండల అధ్యక్షులు రవి ఆధ్వర్యంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గ్రామ కమిటీని ఎన్నుకు న్నారు. అధ్యక్షులుగా చిరంజీవి, ఉపాధ్యక్షులుగా బండ్ల స్వామి, ప్రధాన కార్యదర్శిగా అంకగళ్ల రమేష్,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రవి, పరశురాములు, దాసు, లక్ష్మణ్, మల్లేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాసాప 38వ వార్షికోత్సవం

నవతెలంగాణ-సిద్దిపేట



నేడు సమాజానికి సంస్కృతి, సాంప్రదాయ రచనలు ఎంతో అవసర మని జాతీయ సాహిత్య పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు వడ్లూరి అంజనేయరాజు అన్నారు. స్థానిక సరస్వతి శిశుమందిర్‌లో ఆదివారం జరిగిన జాసాప వార్షికోత్సవంలో ఆయన మాట్లాడుతూ యువ కవులు సాహిత్య రచనలు చేయడంలో ముందుకు రావాలన్నారు. సాహిత్యం ద్వారా సమాజంలోని రుగ్మతలు తొలగించవచ్చన్నారు. జాసాప రాష్ట్ర ఉపాధ్యక్షులు గాజుల రవీందర్ మాట్లాడుతూ ప్రతి రచయిత రచనలు జనుల హృదయాలలో చోటు చేసుకునేలా ఉండాలంటూ, దేశం జాగృతమయ్యేలా సాహిత్యం ముందుకు సాగాలన్నారు. మన చరిత్రను మనం కాపాడుకోవల్సిన అవసరం ఉందన్నారు. ధర్మ రక్షణార్థమై రచనలు చేయాలన్నారు. వార్షికోత్సవం సందర్భంగా తడకమడ్ల సాంప్రదాయ సాహితీ పురస్కారం - అవధాని అవుసుల భానుప్రకాష్ (మేడ్చల్)కు, ఐతా భారతి చంద్రయ్య సాంప్రదాయ కథా పురస్కారం - కూర చిదంబరం (హైదరాబాద్) కు, ఎన్నవెళ్లి బాలసాహిత్య పురస్కారం - గరిపల్లి అశోక్ (సిద్దిపేట) లకు నగదు, ప్రశంసాపత్రాలతో అందజేశారు. ఐతా చంద్రయ్య రచించిన వెన్నెల గువ్వలు బాలల కథలు పుస్తకావిష్కరణ జరిగింది. జాసాప గౌరవ అధ్యక్షులు ఐతా చంద్రయ్య, జాసాప సిద్దిపేట అధ్యక్షులు ఎన్నవెళ్లి రాజమౌళి, ప్రధాన కార్యదర్శి ఉండ్రాళ్ళ రాజేశం, కవులు వరుకోలు లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

కలగా మారిన ద్రాక్ష సాగు





నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలో ద్రాక్ష పంట సాగు కలగా మారింది. ఒకప్పుడు ములుగు, వర్గల్, గజ్వేల్, మనోరాబాద్, తూప్రాన్ తదితర మండలకు ద్రాక్ష సాగు పైచేయి సాధించిన సందర్భాలు ఉన్నారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండా పోయింది. ఈ పంట ఆరు ఏండ్లకు చేతికొచ్చి మొదటగా 8 టన్నులు, రెండవసారి 12 టన్నులు, ఆ తర్వాత 20, 25 వరకు వస్తుందని రైతులు అంటున్నారు. మార్కెట్లో ఒక్కొక్కసారి ధర పడిపోతుంది. ప్రత్యేకించి ఉమ్మడి మెదక్ జిల్లాలోని గజ్వేల్ నియోజకవర్గం ద్రాక్ష సాగులో సింహభాగాన్ని ఆక్రమించేది. విదేశాలకే కాకుండా ఇక్కడి నుంచి కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సా, పశ్చిమబెంగాల్, ఛత్తీస్ గడ్ రాష్ట్రాలకు కూడా ద్రాక్ష ఎగుమతయ్యేది. కానీ పెట్టుబడుల భారం, తెగుళ్లతో జరిగే భారీ నష్టాల కారణంగా తీవ్రంగా నష్టాలు చవిచూడడంతోపాటు ప్రభుత్వ సహకారం కూడా కరువై రైతులు ఈ తోటల సాగుకు దూరమయ్యారు. ఫలితంగా సాగు పూర్తిగా కనుమరుగైంది.

దిగుమతి మహారాష్ట్ర నుంచి.

ప్రస్తుతం మన రాష్ట్ర అవసరాలకు మహారాష్ట్ర నుంచి ద్రాక్షను దిగుమతి చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. రాష్ట్రంలో సాగు లేని కారణంగా మహారాష్ట్ర సరుకుపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. ఒకవేళ ఇక్కడ అడపాదడపా థామ్సన్, రాజ గణేష్ దళాలు సాగుచేసినా అది గోళీల మాదిరిగా గుండ్రంగా ఉంటాయి కానీ మహారాష్ట్రలో సూపర్ సానక మానిక్ మన్ ఆకారంలో ఉండ్ మార్కెట్లో వినియోగదారులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. వీటి దెబ్బకు ఇక్కడ ఉత్పత్తి చేస్తున్న కొద్దిపాటి సరుకును కూడా కొనేవారు లేకుండా పోయారు.

అడుగు పడని సాగు..

అప్పట్లో ములుగు యూనివర్శిటీ పరిధిలోని రాజేంద్రనగర్లోని ఉద్యానవన కళాశాలలో మేధోమ ధన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సాగుపై తగ్గడానికి గల కారణాలపై సుదీర్ఘంగా చర్చించారు. హైదరాబాద్ కు సమీపంలోని ఉమ్మడి మెదక్, రంగారెడ్డి జిల్లాలో భూములన్నీ రియల్ వ్యాపారం కారణంగా బడాబాబులు చేతులకు వెళ్లిపోవడం, ద్రాక్ష సాగుకు కూలీలు సమస్యగా మారటం, పెట్టుబడి లక్షల్లో ఉండటం, ఎరువులు క్రిమిసంహారకాల నిర్వహణ కష్టతరంగా మారటం వంటి కారణాల వల్ల సాగు పడిపోయి. ప్రస్తుతం కనుకమరగయ్యే పరిస్థితి వచ్చింది.

వసంత పంచమికి వర్గల్ గిరి ముస్తాబు



- పూర్తయిన వసంతపంచమి ఏర్పాట్లు
- అమ్మవారి చెంతకు చేరుకోనున్న భక్తులు
- అధిక సంఖ్యలో జరుగనున్న అక్షరాభ్యాసాలు

నవతెలంగా-వర్గల్

మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన వర్గల్ విద్యాసరస్వతి క్షేత్రంలో నేడు వసంత పంచమిని ఘనంగా నిర్వహించనున్నారు. వసంత పంచమి పర్వదినానికి సంబందించిన ఏర్పాట్లు పూర్తయినట్లు ఆలయ వ్యవస్థాపకులు యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి తెలిపారు. మాఘ శుద్ధ పంచమి రోజున అమ్మవారు జన్మించారు. అమ్మవారి జన్మదినాన్ని పురస్కరించుకొని వసంత పంచమి వేడుకలు నిర్వహిస్తారు. చదువుల తల్లి సరస్వతి కి అత్యంత ప్రీతికరమైన రోజు కావున వసంత పంచమి రోజున చాల మంది తమ పిల్లకు అమ్మవారి సన్నిధిలో అక్షరాభ్యాసం చేయిస్తారు. అమ్మవారి చెంత అక్షరాభ్యాసం చేయిస్తే తమ పిల్లలు జ్ఞానవంతులు అవుతారని భక్తుల విశ్వాసం. వర్గల్ క్షేత్రంలో వసంత పంచమి సందర్భంగా అధిక సంఖ్యలో అక్షరాభ్యాసాలు



జరుగు తాయి. వసంత పంచమి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. వసంత పంచమి సందర్భంగా అమ్మవారికి లక్ష పుషపార్చన, పల్లకి సేవ, శ్రీచక్ర పూజను అర్చకులు నిర్వహిస్తారు. అమ్మవారికి వివిధ రకాలైన తీపి పదార్ధాలను నైవేద్యంగా సమర్పిస్తారు. తెలంగాణ రాష్ట్రంలో రెండో బాసరగా ప్రసిద్ధి పొందిన ఈ క్షేత్రం హైదరాబాద్‌కి సంపంలో ఉన్నందున అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు.

అధిక సంఖ్యలో జరగనున్న అక్షరాభ్యాసాలు

వసంత పంచమి సందర్భంగా అధిక సంఖ్యలో చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహిస్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా అన్ని రకాల సౌకర్యాలను భద్రత ఏర్పాట్లు చేసాము. అమ్మవారి అక్షరాభ్యాస మండపంలో చిన్నారులకు అక్షరాబ్యాస కార్యక్రమాలు నిర్వహిస్తాము. అమ్మవారిని దర్శించుకొని దేవికృపకు పాత్రులు కలగాలని కోరుతున్నాము.

-యయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి
(ఆలయ వ్యవస్థాపకులు)



మున్సిపల్‌లో కాంగ్రెస్ పాగా వేయటానికి కసరత్తు..



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లో కాంగ్రెస్ పాగా వేసినందుకు ఇప్పటి నుంచే కసరత్తు ప్రారంభించింది. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి నాయకత్వంలో మున్సిపాలిటీలో 20 వార్డులు ఉండగా ప్రతి వార్డులో సమన్వయ కమిటీలను వేస్తున్నారు. ఇటీవల గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పాలకవర్గం జనవరి 26 తో ముగిసిన సంగతి పాఠకులకు తెలిసిందే. అయితే వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ 20 వార్డులను గెలుపొందేందుకు వార్డులో బలమైన కార్యకర్తలను ఎంపిక చేసి ఆ వార్డులో ఇందిరమ్మ కమిటీల ద్వారా రేషన్ కార్డులు, రైతు భరోసాతో పాటు యువత భరోసా తదితర సంక్షేమ పథకాలను కమిటీల ద్వారా వార్డులో ఎంపిక చేసుకొని వారికి అందిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ల ప్రకారం కమిటీలో కార్యకర్తలను నియమించినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మున్సిపాలిటీపై పట్టు సాధించేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు.

2014, 2018 లో జరిగిన రెండుసార్లు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో..

కాంగ్రెస్‌కు రెండు పరియాలు ఒక్కొక్క స్థానంతో సరిపెట్టుకుంది. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ చైర్మెన్ స్థానాన్ని చేజిక్కించుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఇప్పుడున్న మున్సిపల్ వార్డులో అన్ని స్థానాలను గెలిచి స్వీపు చెయ్యాలని ప్రయత్నలో ఉన్నారు. ప్రస్తుతం 13వ వార్డులో కాంగ్రెస్ కౌన్సిలర్ సహిన సమీర్ గత 5 ఏండ్లుగా అభివృద్ధి పనులు చేపట్టారు. మున్సిపల్ పరిధిలో ఇప్పటికే 15 వార్డులో ఇందిరమ్మ కమిటీ సభ్యులు జంగం రమేష్ గౌడ్ సమస్యలను గుర్తించి పరిష్కారానికి అడుగులు వేశారు. అదేవిధంగా ఆరో వార్డులో కాంగ్రెస్ పట్ట ణం ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ పలు కార్యక్రమాలను చేపడుతూ బాధిత కుటుంబాలను ఆదుకుంటున్నారు. 16 వార్డులో గాడిపల్లి శ్రీనివాస్ పోటీ చేయాలని ఉద్దేశంతో వార్డులో నివసిస్తున్న ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటారు. వార్డులో చిన్న చిన్న సమస్యలను గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి దృష్టికి తీసుకపోయి పరిష్కారం చేస్తున్నారు. మూడో వార్డులో సారిక శ్రీనివాస్ రెడ్డి దృష్టి పెట్టారు. ఇలా ప్రతి వార్డులో చురుకైన కార్యకర్తలను గుర్తించి వారికి బాధ్యతలు అప్పగించారు. త్వరలోనే అన్ని వార్డుల్లో జెండా కార్యక్రమాన్ని చేపడితే బాగుంటుందని కార్యకర్తలు నర్సారెడ్డి దృష్టికి తీసుకుపోయారు. గజ్వేల్ పట్టణంలో 15 వార్డులు, ప్రజ్ఞాపూర్‌లో ఐదు వార్డులు ఉన్నాయి. అన్నిటిలో కార్యకర్తలను ఇంకా కొన్ని చోట్ల గుర్తించలేదని కార్యకర్తల ద్వారా తెలుస్తుంది. ఇది ఇలా ఉండగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్ ఈ కమిటీలు చురకుగా పనిచేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

తగ్గుముఖం పట్టిన చలి

-పట్టణాల్లో పెరుగుతున్న వాకర్స్



నవతెలంగాణ-గజ్వేల్

నిన్న మొన్నటి వరకు చలి, మంచు గాలులతో వాకర్స్ చాలా ఇబ్బందులు ఎదుర్కొని వాకింగ్ చేశారు. పట్టణాల్లో చాలా చోట్ల వాకింగ్ దారులు తగ్గిపోయారు. చలికి రక్షణ చేసుకుంటూ కొందరు మాత్రం వాకింగ్ను కొనసాగించారు. మున్సిపల్ కేంద్రాలైన గజ్వేల్, సిద్ధిపేట, దుబ్బాక, చేర్యాల, హుస్నాబాద్ తదితర ప్రాంతాల్లో ఉదయం 4 గంటల నుంచి వాకింగ్ దారులు బయటకు వెళ్తున్నారు. శరీరానికి చెమట వచ్చేవరకు పరుగులు పెడుతూ సూర్య నమస్కారాలు చేస్తూ ముందుకు సాగుతున్నారు. చలి తీవ్ర రూపం కావడం వల్ల వారం రోజులపాటు కొందరు తగ్గిపోయారు. రెండు రోజులుగా చలి తగ్గిపోవడంతో పట్టణాల్లో తిరిగి వాకింగ్ దారులు రోడ్లపై కొచ్చి తమ శరీరానికి శ్రమను కలిగిస్తున్నారు. షుగర్, బిపి ఇతర వ్యాధులను నయం చేసుకునేందుకు వాకింగ్ ద్వారా ముందుకు వెళుతున్నారు. మహిళలు, పురుషులు, యువకులు పెద్ద ఎత్తున జిమ్మింగ్ సెంటర్ లకు వెళుతున్నారు. ఒక్కొక్కరు ఐదు కిలోమీటర్ల దూరం వరకు వెళ్తున్నారు. గజ్వేల్ పట్టణంలో ముత్రాజ్పల్లి, క్యా సారం, ప్రజ్ఞాపూర్ పట్టణం ఊర చెరువు వద్ద వాకర్స్ వాకింగ్ చేస్తున్నారు. వాకింగ్ ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని వైద్యులు ద్వారా తెలుసుకొని వేలాదిమంది రోజు వాకింగ్ చేస్తున్నారు.

